# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

సోమవారం 3, ఏప్రిల్ 2023 | 16 పేజీలు




## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ



9లో...

## రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా॥ 06 : 31

సహర్

ఉ॥ 04 : 43





## కొండగట్టు అంజన్న చిన్న జయంతికి

# ఏర్పాట్లు సిద్ధం

2 లో..

**4 నుండి 6 వరకు జయంతి ఉత్సవాలు ఘనంగా జరిపేందుకు అధికారులకు బాధ్యతలు**

మల్యాల, ప్రభాత వార్త: తెలంగాణలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంలో ఒకటైన మల్యాల మండలం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఈనెల 4 నుండి జరిగే చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలను ఈసారి మునుపటి కంటే ఘనంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఇందుకోసం జగిత్యాల జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పి భాస్కర్, చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్ ఆధ్వర్యంలో ఇప్పటికే జయంతి నిర్వహణపై అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.

## కర్షకుల కంట

# కన్నీరు





**గతంలో అగ్గితెగులు, దోమపోటు, ఉసవిరుగుడు**

**నేడు మెడవిరుపు రోగంతో తీవ్ర పంట నష్టం**

**వరికి ఐదు సార్ల పైనే మందుల పిచికారీ**

**ఆర్థికంగా నష్టపోతున్న రైతులు**

**ధాన్యం దిగుబడి తక్కువ వచ్చే అవకాశం**

**పెట్టుబడి వస్తదో రాదని రైతుల ఆవేదన**

2 లో..

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : ఎండనకా, వాననకా అరుకాలం శ్రమిస్తున్న రైతులకు వరి పంటకు అగ్గితెగులు, దోమపోటు, ఉసవిరుగుడు సోకి కర్షకుల కంట కన్నీరు మిగిల్చింది. రైతులు ఇప్పటికీ ఐదు సార్లపైనే మందులు పిచికారీ చేస్తే కొద్దిగా నివారణ కాగా నేడు మెడవిరుపు రోగం రావడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. జగిత్యాల జిల్లాలో 18 మండలాలతో పాటు క్రొత్తగా ఏర్పడ్డ మరో రెండు మండలాల్లో వరి పంట ఎక్కువగా సాగు చేస్తుంన్నారు. జిల్లాలో సాగు నీరు ఎక్కువ ఉండటంతో జిల్లాలో 3 లక్షల ఎకరాల పైన వరిపంట సాగు చేస్తున్నారు. కాగా ఏసంగిలో వరి పంట రైతులు ముందుగా నారు పోసి నాట్లు పెట్టడంతో బ్యాక్టీరియా వల్ల వరికాండానికి అగ్గితెగులు ప్రారంభమయ్యింది.

## 58,59 క్రింద భూ క్రమబద్దీకరణకు ఏప్రిల్ 30 వరకు దరఖాస్తులను

# సమర్పించాలి



**ఏప్రిల్ 30 వరకు ప్రభుత్వ ఉత్తర్వు 58, 59 క్రింద నూతన దరఖాస్తులకు అవకాశం**

**2020 జూన్ 02 నాటికి కటాఫ్ తేది పొడిగింపు**

**జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

2 లో..

## తెలంగాణను కాపాడే ఏకైక పార్టీ

# బిఆర్ఎస్

కరీంనగర్, ప్రభాతవార్త : తెలంగాణను కాపాడే ఏకైక పార్టీ బిఆర్ఎస్ అని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధితో పచ్చగా ఉన్న తెలంగాణను చూసి ఓర్వలేక ఇక్కడి వనరులు, నిధులు కొల్లగొట్టాలని బండి సంజయ్, రేవంత్ రెడ్డి, షర్మిల ముగ్గురు ఏకమయ్యారని ఆరోపించారు.



**పార్టీని కార్యకర్తలు కాపాడితే.. కార్యకర్తలను పార్టీ కాపాడుతుంది**

**రాష్ట్రంలో ఓటు అడిగే హక్కు కలిగిన ఏకైక పార్టీ బిఆర్ఎస్**

**రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్**

16 లో..

# కర్షకుల కంట కన్నీరు

మొదటి పేజీ తరువాయి..

వరి నారు పెట్టిన 15 రోజులకే మొగిపురుగు ప్రభావంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అనంతరం కొద్ది రోజుల తర్వాత వరికి అగ్గితెగులు సోకడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందారు. అగ్గితెగులు నివారణకు మందులు పిచికారీ చేసినప్పటికీ అగ్గితెగులు నివారణ కావడం లేదు. జిల్లాలో 3 లక్షల ఎకరాల వరిపంట సాగుచేయగా 30 శాతం వరకు అగ్గితెగులు సోకడంతో పంట దిగుబడి తగ్గే అవకాశాలు ఎంతగానో ఉన్నాయి. ఈ యాసంగిలో దొడ్డ రకాలే ఘననీయంగా సాగు చేసినప్పటికీ మొగిపురుగు, అగ్గితెగులు, చీడపీడల ప్రభావంతో నాలుగు సార్లు పిచికారీ చేయగా పెట్టుబడి అధికం కావడం, పెట్టిన పెట్టుబడి వస్తదో రాదోనని భయబ్రాంతులకు గురౌతున్నారు. రైతులు విత్తన శుద్ధిచేయకుండా వరినారు పోయడం, నాటు వేసిన తరువాత 1 నుండి 15 రోజుల మధ్య తగిన మోతాదులో మందులు వాడకపోవడం, వాతావరణంలో మార్పులు, ఆకుపై నిలిస్తున్న తడి కారణంగా అగ్గితెగులు వస్తుంది. మోతాదుకు మించి యూరియా వినియోగించడంతో అగ్గితెగులు వచ్చే అవకాశం ఉంది. పొలంలో గట్లపైన ఉన్న కలుపు మొక్కలను తొలగించకపోయిన పిలకలు తొడిగే దశలో అగ్గితెగులు ప్రభావం చూపుతుంది. వరి ఆకుల మీద వెన్ను మెడ భాగాల మీద, ఆకులపై నూలు కండె ఆకారంతో గోధుమరంగు మచ్చలు ఏర్పడుతున్నాయి. ఈ మచ్చల మధ్యలో బూడిదె రంగు ఉంటుంది. అగ్గితెగులు ప్రథమిక దశలోనే గుర్తించి నివారణ చర్యలు తీసుకోవాలి. అగ్గితెగులు రైతుల నిర్లక్ష్యం చేయడంతోనే ఉసవిరుగుడు, మెడవిరుపు రోగం వరికి వచ్చింది. ఇప్పటికి 5 సార్లు వరికి మందులు పిచికారి చేసినారు. ఈ ఏసంగి వరి పంట మొదటి నుండి వాతవరణ పరిస్థితుల వలన ఏదో ఒక రోగం రావడంతో రైతులు ఇప్పటికి అనేక సార్లు మంతులు పిచికారు చేసారు. ఇపుడు మెడ విరుపు రోగం రావడంతో వరి దాన్యం గింజ వచ్చిన దశ కావడంతో దోమ మోత్తం తినేస్తుంది దీంతో దిగుబడి చాల తక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నాయి.

**రైతులకు వరిపంటపై ఈ యాసంగి ఎక్కువ పెట్టుబడి...:** యాసంగి సీజన్‌లో వరి రైతులకు పెట్టుబడి అధికమైంది. వరి నాట్ల సమయంలో మొగిపురుగు నివారించడానికి రెండు మూడు సార్లు పురుగు మందులు వాడారు. అగ్గితెగులు నివారణకు మందులు, పురుగుమందు పిచికారీ మూడు నుండి నాలుగు సార్లు చేస్తున్నారు. నేడు ఉసవిరుగుడు, మెడవిరుపు రోగం రావడంతో రైతులు మల్లి మందులు పిచికారి చేస్తున్నారు. ఒక్క సారి పిచికారి చేయడానికి రూ. 2 వేల పైనే ఖర్చు అవుతుంది. ఈ యాసంగిలో ఇప్పటికే అగ్గితెగులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో 5 నుండి 6 సార్లు మందులు పిచికారి చేయడంతో ఒక ఎకరాకు రూ. 8 నుండి 10 వేలు అధనంగా ఖర్చు అవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొగిపురుగు, అగ్గితెగులు, ఉసవిరుగుడు, మెడవిరుపు ప్రభావంతో పెట్టుబడి అధికం అవుతుందని ఇతర ప్రాంతాలనుండి అప్పు తెచ్చి పంట పెట్టుబడి పెడుతున్నామని, వరి పంటలో నష్టం జరిగితే ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. వరి మెడవిరుపు రోగం విషయమై జిల్లా వ్యవసాయ అధికారి సురేష్‌ను పోన్‌లో సంప్రదించగా అయన అందుబాటులో లేదు.

**వరికి మెడవిరుపు రోగంతో తీవ్ర నష్టపోతున్నాం**

**నేరెళ్ల భూమారెడ్డి, జిల్లా రైతు వేదిక అధ్యక్షుడు జగిత్యాల**



యాసంగి వరి పంట వేసినప్పటినుండి అగ్గితెగులు, మోగిపురుగు, దోమ, ఊసపోవడంతో పాటు ఇప్పుడు మెడ విరుపు రోగం వచ్చిందని మందులు పిచికారి ఇప్పటికీ ఐదు సార్లు చేశామని, పిచికారి చేస్తే ఒక ఎకరాకు రూ. 3 వేల పైనే ఖర్చు వస్తుందని పేర్కొన్నారు. ఈ యాసంగిలో పంట పెట్టుబడి ఎక్కువ అయిందని పంట దిగుబడి వచ్చే పరిస్థితి



లేదని, మొన్న కురిసిన అకాల వర్షాలతో కొంత పంట దెబ్బతిన్నదని ప్రభుత్వం వరి పంట నష్ట పరిహారం అందచేసి రైతులను ఆదుకోవాలి.

**వ్యవసాయ అధికారులు సలహాలు, సూచనలు ఇవ్వడం లేదు. రైతులకు ఏ మందులు పిచికారీ చేయాలో తెలియడం లేదు**

**అల్లూరి మహేంధర్‌రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ మెటుపల్లి**



వరిలో ఊస పెరగడం, మెడ విరుపు రోగంతో వరిపంట 30 నుంచి 40 శాతం పూర్తిగా పాడైపోయిందని, గతంలో అగ్గితెగులు, ముగిపురుగు, దోమ, నివారణకు అనేక సార్లు మందులు పిచికారీ చేసామని, ఈ యాసంగి పంట దిగుబడి వచ్చే పరిస్థితులు లేదని అన్నారు. వ్యవసాయ అధికారులు పంటలకు రోగాలు వచ్చినప్పుడు రైతులకు ఏ మందులు కొట్టాలో సూచనలు, సలహాలు ఇవ్వడం లేదని, రోగం తగ్గడం కోసం ఏమందు పిచికారీ చేయాలో తెలియడం లేదని, ఏ మందు కొట్టిన వరిలో దోమ, మొగిపురుగు, మెడవిరుపు రోగం పోవడం లేదని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నామని ప్రభుత్వం ఆదుకోవాలని పేర్కొన్నారు.

**శాస్త్రవేత్తలు మేలైన వరి రకాలు ఉత్పత్తి చేయాలి**

**కొలగాని రామకృష్ణ, రైతు వెల్లుర్తి**



శాస్త్రవేత్తలు వరి వంగడాలను నూతన పద్దతిలో ప్రయోగాలు చేసి, రోగ నివారణ సంబంధించిన ఉత్పత్తులు తయారు చేయాలని పేర్కొన్నారు. వరిలో మెడవిరుపు రోగంతో తెల్ల గొలకలు వస్తున్నాయని, ఎన్ని సార్లు మందులు పిచికారీ చేసిన రోగం తగ్గడం లేదన్నారు. మొన్న వర్షాలతోనే తీవ్ర నష్టం జరిగిందని, ఇప్పుడు మెడవిరుపు రోగం రావడంతో తీవ్ర నష్టం జరుగుతుందని, ఇప్పటికే ఎకరాకు 30 వేలు ఖర్చు పెట్టామని పెట్టిన పెట్టుబడి వచ్చేటట్లు లేదని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని పేర్కొన్నారు.

**వరిపంట యాసంగితో తీవ్ర నష్టపోయాం**

**బొనగిరి సురేష్, రైతు జగిత్యాల**



గతంలో ఏ సంవత్సరం లేని విధంగా ఈ సంవత్సరం యాసంగిలో వరిలో మొదట నుండి రోగాలు వస్తున్నాయని, ఇప్పుడు వరి కొలకలు తయారు అయ్యే సమయంలో మెడవిరుపు రావడంతో వడ్లు తప్ప పోయే అవకాశం ఉన్నదని, ఇప్పటికే ఐదు సార్లు పిచికారీ చేశామని, పెట్టిన పెట్టుబడి వచ్చే పరిస్థితి లేదని వరిధాన్యంలో శాస్త్రవేత్తలు కొత్త వంగడాలు తయారు చేయాలని వరి పంట రోగం వచ్చిన వెంటనే వ్యవసాయ అధికారులు సలహాలు, సూచనలు ఇవ్వాలని, దీంతో కొంత మేరకు పంట నష్టం జరిగే అవకాశం ఉండదని పేర్కొన్నారు.

## కొండగట్టు అంజన్న

# చిన్న జయంతికి ఏర్పాట్లు సిద్ధం

మొదటి పేజీ తరువాయి..



ఈసారి జగిత్యాలకు జిల్లా కలెక్టర్, ఎస్పి బాధ్యతలు చేపట్టిన మొదటిసారి జరిగే చిన్న హనుమాన్ జయంతిని వకడ్బందీగా వైభవంగా నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. గతంలో కంటే భిన్నంగా ఈసారి చిన్న హనుమాన్ జయంతిని అత్యంత బ్రహ్మాండంగా నిర్వహించాలని, సిఎం కేసీఆర్ ఆలయానికి నిధులు కేటాయించినందుకు కొండగట్టు అంజన్న పేరు నలుమూలల వ్యాపించాలని, జయంతిని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రవిశంకర్ ఆదేశించారు. దీనికి తోడు జిల్లా కలెక్టర్, ఎస్పిలు కూడా జయంతి నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. సిఎం కేసీఆర్ కొండగట్టు వచ్చిన దరిమిన ప్రాధాన్యత సంతరించుకోగా అనంతరం చిన్న జయంతి రావడంతో పాటుగా అధికారికంగా పెద్ద హనుమాన్ జయంతి కూడా మరో 41 రోజుల్లో ఉండగా, ఇక్కడ ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో గతంలో ప్రారంభించిన విధంగానే అఖండ హనుమాన్ చాలీసా కార్యక్రమాన్ని కూడా కొనసాగించాలన్న ఆలోచన కూడా ఉంది. చిన్న జయంతితో పాటు పెద్ద జయంతి కూడా సమీపంగానే ఉన్నందున దీక్ష స్వాములకు సాధారణ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయంలో తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా లక్షల సంఖ్యలో భక్తులు మాల విరమణ చేసుకునేందుకు కొండగట్టుకు రావడం జరుగుతుంది. కనుక దీక్షా స్వాములకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని అన్నారు. మాల విరమణ కేంద్రాలు, కేశఖండనాలు, కొనేరు, ప్రసాదాల కౌంటర్లు, మంచినీటి వసతి వంటి ముఖ్యమైన సౌకర్యాలను అందుబాటులో కల్పించడమే కాకుండా భక్తులు, దీక్ష స్వాములు స్వామివారిని దర్శించుకునేందుకు తగిన క్యూలైన్లు, బారీకేట్లను ఏర్పాటు చేస్తున్నారు. జయంతి సందర్భంగా ఆలయంలో భక్తులకు ఎటువంటి లోటు రాకుండా 12 అంశాలకు సంబంధించి ప్రత్యేక అధికారులకు ఇంచార్జీ బాధ్యతలను జిల్లా కలెక్టర్ కు అప్పగించారు. అంతేకాకుండా మరో 12 మంది వీరిపై పర్యవేక్షణ అధికారులుగా నియమించారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున ఆలయంలో చలువ పందిళ్ళు కూడా ఏర్పాటు చేశారు. అంతేకాకుండా భక్తులకు ఘాట్ రోడ్డుమార్గంతో పాటు మెట్ల దారిలో కూడా చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. బుజ్జిపోతున్న వద్ద వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేయగా, అక్కడ నుండి ఉచిత బస్సుల ద్వారా వై జంక్షన్ వరకు భక్తులను అనుమతిస్తారు.

**మెటల్ డిటెక్టర్లు.... వాకీ టాకీలతో...:** మూడు రోజుల పాటు జయంతి నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా భక్తులకు ఎప్పటికప్పుడు అందుబాటులో సౌకర్యాలు కల్పించేందుకు గాను ఈసారి పోలీస్ అధికారుల సూచన మేరకు అధికారులు ఆలయంలో మెటల్ డిటెక్టర్లతో పాటు వాకీ టాకీలను వినియోగిస్తున్నారు.

**1500 మందితో పోలీస్ బందోబస్తు...:** జయంతి ఉత్సవాల సందర్భంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుండే కాకుండా పొరుగు జిల్లాల నుండి కూడా కొండగట్టులో విధుల నిర్వహణకు 1500 మంది పోలీస్ బలగాలను వినియోగిస్తున్నారు. ఇందులో స్థానిక పోలీసులతో పాటు మహిళా పోలీసులు, హోంగార్డులు, ఏఆర్ స్పెషల్ డిస్ట్రిక్ట్ గార్డ్‌తో పాటు డిఎస్పి, సిఐ, ఎస్ఐల ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు.

**మూడు లక్షల లడ్డూలు సిద్ధం...:** వివిధ ప్రాంతాల నుండి వచ్చే సాధారణ భక్తులతో పాటు దీక్షస్వాములు కొండగట్టు అంజన్న లడ్డు అంటే ఎంతో ఇష్టపడతారు. కాగా జయంత్సోవాల సందర్భంగా సుమారు రెండు లక్షల పైగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఇప్పటి వరకు మూడు లక్షల లడ్డులను తయారు చేశారు. రోజుకు 40వేల చొప్పున తయారీ కేంద్రంలో లడ్డూలను తయారు చేస్తున్నారు.

**జయంతి సందర్భంగా అర్జిత సేవలు నిలిపివేత...:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఈనెల 4 నుండి ప్రారంభమయ్యే చిన్నహనుమాన్ జయంతి సందర్భంగా ఆలయంలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే భక్తుల రద్దీ దృష్ట్యా జయంతి ఉత్సవాల సందర్భంగా ఈనెల 4 నుండి 7 వరకు ఆలయంలో నిత్య అర్జిత సేవలు అన్నింటిని నిలిపివేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి టంకశాల వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. జయంతి ఉత్సవాల సందర్భంగా మాల విరమణ చేసుకునే దీక్షా స్వాములకు, సాధారణ భక్తులకు ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నందున అర్జిత సేవలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు, జయంతి అనంతరం తిరిగి కొనసాగిస్తామని ఈవో వెంకటేష్ తెలిపారు.

## 58,59 క్రింద భూ క్రమబద్దీకరణకు

# ఏప్రిల్ 30 వరకు దరఖాస్తులకు సమర్పించాలి

మొదటి పేజీ తరువాయి..



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** జీవో నెం. 58,59 ద్వారా అభ్యంతరం లేని ఆక్రమిత ప్రభుత్వ స్థలాల క్రమబద్దీకరణకు ఏప్రిల్ ఒకటి నుంచి ఏప్రిల్ 30 వరకు మీ సేవా ద్వారా దరఖాస్తులను సమర్పించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 58,59 ప్రకారం అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్దీకరణకు 2014 జూన్ 02 కటాఫ్ తేదీ ఉండగా, దానిని 2020 జూన్ 02 కు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గత నెల 17వ తారీఖున ఉత్తర్వుల సంఖ్య 29ను జారీ చేసి, నూతనంగా భూ క్రమబద్దీకరణకు దరఖాస్తులు చేసుకునేందుకు ఏప్రిల్ 1 నుంచి ఏప్రిల్ 30 వరకు అవకాశం కల్పించిందని, మీ సేవా ద్వారా ఏప్రిల్ 30 లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# విధినిర్వహణలో భాగమే నాకర్తవ్యం

## పాలాభిషేకాలు చేసి నన్ను దూరం చేయొద్దు

## సామాన్యులకు అన్యాయం జరిగితే సహించలేను

## వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి. రంగనాథ్



**వరంగల్ క్రైం ప్రభాతవార్త ఏప్రిల్ 02:** నా ఉద్యోగ నిర్వహణలో భాగంగానే భూతగాదాలు పరిష్కరించి సామాన్య ప్రజలకు న్యాయం చేస్తున్నానని పాలాభిషేకాలు చేసి నన్ను దూరంగా చూడొద్దని వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి. రంగనాథ్ అన్నారు. ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ వరంగల్ పోలీస్ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన నుండి భూకబ్జాలు ఇతరత్రా సమస్యలు పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు. న్యాయం పొందిన బాధితులు అభిమానంతో నా చిత్రపటానికి పాలాభిషేకం చేయడం సరైన పద్దతి కాదని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు బాధితులకు పేదలకు న్యాయం చేయడంతో పాటు వారికి వెన్నంటే ఉండడం నా కర్తవ్యం అన్నారు. నిరంతరం శాంతి భద్రతలు కాపాడడంతో పాటు ప్రజలకు సమన్యాయం చేయడం బాధ్యతగా భావిస్తున్నాను. బాధితుల పిర్యాదు క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతాధికారులు సహచర సిబ్బంది, సహకారంతో బాధితులకు న్యాయం చేయడం జరుగుతుందని తెలిపారు.

# అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరిన కాంగ్రెస్ నాయకులు

*ఎలిగేడు,ప్రభాతవార్త :*

ఎలిగేడు మండలంలో జరిగిన అభివృద్ధిపై టిఆర్ఎస్ నాయకులు బహిరంగ చర్చకు వస్తే మేము సిద్ధంగా ఉన్నామని కాంగ్రెస్ నాయకులు సవాల్ విసిరారు. ఆదివారం ఎలిగేడులో విలేకరులతో మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలం చెందాడు గనకనే ప్రతిపక్ష పార్టీగా సమస్యలపై నిల దీస్తున్నామన్నారు. 2014 నుండి మండలంలో ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చారు. చర్చకు రావాలని రెండో సారి ఎమ్మెల్యేగా పోటీ చేసే సమయంలో నారాయణపల్లె నుండి బురహాన్‌మియాపేట గ్రామానికి మిట్టల్ రోడ్డు నిర్మిస్తానని ఇచ్చిన హామీ ఏమైందో చెప్పాలన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం కేజీ టు పీజీ విద్య దళిత బంధు రైతు రుణమాఫీ నిరుద్యోగ భృతి 50 పడకల ఆసుపత్రిని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ నాయకులు బహిరంగ చర్చకు రాకపోతే వారి ఇళ్ల వద్దకు కాంగ్రెస్ నాయకులు వెళ్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల



అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకుడు దుగ్యాల సంతోష్‌రావు, సుల్తాన్‌పూర్ లాలపల్లి సర్పంచులు వెంకటేశ్వరరావు, సింగిరెడ్డి, ఎల్లమ్మ ,రాజేశ్వర్‌రెడ్డి, ఉపసర్పంచ్ కె.వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ కొండ తిరుపతిగౌడ్, నాయకులు తిరుమల రెడ్డి,జానీ అమ్ముల శ్రీనివాస్, ముత్యాల రమేష్‌లు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## పాపన్న ఆశలు ఆశాయాలను కొనసాగిద్దాం

*కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :*



మండల కేంద్రంలో సర్వాయి పాపన్న సంక్షేమ సమితి మండల అధ్యక్షులు గాదర్ల వెంకటరాజం గౌడ్ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న 313 వర్ధంతి సందర్భంగా సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాపన్న ఆశలు, ఆశాయాలను నింతరం కొనసాగించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాపన్న జయంతి, వర్ధంతి వేడుకలను అధికారంగా నిర్వహించడం చాలా సంతోషకరమని తెలిపారు. పాపన్న చరిత్రను పాఠ్య పుస్తకాల్లో లిఖించాలని, జిల్లాకు సర్వాయి పాపన్న పేరును ప్రకటిచాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న సంక్షేమ సమితి జిల్లా యువజన అధ్యక్షులు జక్కే విష్ణువర్ధన్‌గౌడ్,సర్వాయి పాపన్న సంక్షేమ సమితి మండల అధ్యక్షులు గాదర్ల వెంకటరాజంగౌడ్,మద్దల నరేష్, శ్రీనివాస్, శ్యామ్, సురేష్, అజయ్, బహుజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో ఘనంగా ఆంజనేయ స్వామి శోభయాత్ర

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

మహావీర్ జయంతిని పురస్కరించుకుని జమ్మికుంట పట్టణంలో ఆదివారం పంచముఖ ఆంజనేయ స్వామి శోభయాత్రను ఘనంగా నిర్వహించారు. పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల ప్రసాదాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు చేసి పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం నుండి పట్టణంలోని రైల్వే స్టేషన్ దగ్గర గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం వరకు శోభయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామిని విద్యుత్ దీపాల అలంకరణతో అలంకరించి అంగరంగ వైభవంగా వందలాది మంది భక్తులు పాల్గొనగా స్వామివారి శోభయాత్రను ఆలయ కమిటి చైర్మన్ పొనగంటి మల్లయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ.... ప్రతి సంవత్సరం మహావీర్ జయంతి సందర్భంగా స్వామివారిని అలంకరించి శోభయాత్రను ఘనంగా నిర్వహిస్తామని ఇది నాటి



నుండి వస్తున్న ఆచారం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, ఐలయ్య, రాజేందర్, హనుమాన్ దీక్షపరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు సమర్పించారు.

# బిజెపి జిల్లా అధ్యక్షునిగా రావుల రాజేందర్ నియామకం పట్ల సంబరాలు

*ఎలిగేడు,ప్రభాతవార్త :*



భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షుడిగా రామగుండం ప్రాంతానికి చెందిన రావుల రాజేందర్ నియామకం పట్ల జూలపల్లి మండల కేంద్రంలో ఉపసర్పంచ్ కొప్పుల మహేష్ ఆధ్వర్యంలో సీతను పంపించేసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా కొప్పుల మహేష్ మాట్లాడుతూ బిజెపి పార్టీలో కిందిస్థాయి కార్యకర్త నుండి బిజెపి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక కావడం ఒక బిజేపి పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఆవుల రాజు,సింగిరెడ్డి,మహిపాల్‌రెడ్డి,ఎండి గౌస్ పాషా,చొప్పరి సంతు,బొడిగ లక్ష్మణ్,భాస్కర్,గీసకేతన్లు పాల్గొన్నారు.

# ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే దాసరి

*కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :*



కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త పాలకాని కనకయ్యకి మాతృ వియోగం నిదానపురం శ్రీనివాస్ అనా రోగ్యంతో మరణించారు. అలాగే ఇదులాపూర్ గ్రామానికి చెందిన మోహన రెడ్డి భార్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆదివారం బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పరామర్శించి ప్రగఢ సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు,ఎంపీపీ నూనెటి సంపత్, జడ్పిటిసి వంగళ తిరుపతిరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు గొడుగు రాజకొమురయ్య,రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షులు నిదానపురం దేవయ్య,పిఎసిఎస్ చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి,వైస్ ఎంపీపీ జూకంటి శిరీష- అనిల్,ఎఎంసీ మాజీ చైర్మన్ రామచంద్రారెడ్డి,సర్పంచులు ఆడెపు శ్రీదేవి-రాజు,రజిత-తిరుపతి,ఎంపీటీసీ సువర్ణ - చంద్రు,ఉపసర్పంచ్‌ల కరుణాకర్‌లు పాల్గొన్నారు.

# పాపన్న ఆశలు ఆశాయాలను కొనసాగిద్దాం

*కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :*



మండల కేంద్రంలో సర్వాయి పాపన్న సంక్షేమ సమితి మండల అధ్యక్షులు గాదర్ల వెంకటరాజం గౌడ్ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న 313 వర్ధంతి సందర్భంగా సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాపన్న ఆశలు, ఆశాయాలను నింతరం కొనసాగించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాపన్న జయంతి, వర్ధంతి వేడుకలను అధికారంగా నిర్వహించడం చాలా సంతోష కరమని తెలిపారు. పాపన్న చరిత్రను పాఠ్య పుస్తకాల్లో లిఖించాలని, జిల్లాకు సర్వాయి పాపన్న పేరును ప్రకటిచాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న సంక్షేమ సమితి జిల్లా యువ జన అధ్యక్షులు జక్కే విష్ణువర్ధన్‌గౌడ్,సర్వాయి పాపన్న సంక్షేమ సమితి మండల అధ్యక్షులు గాదర్ల వెంకటరాజంగౌడ్,మద్దల నరేష్, శ్రీనివాస్, శ్యామ్, సురేష్, అజయ్, బహుజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి పదవ తరగతి పరీక్షలు

*వీణవంక, ప్రభాత వార్త:*

నేటి నుండి ఈనెల 13 వరకు పదవ తరగతి పరీక్షలు నిర్వహించ బడుతాయని మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వీణవంక, చల్లూరు, ఘన్ముకుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 300 మంది పరీక్షలకు హాజరవుతున్నట్లు ఆయన వివరించారు. పరీక్షలు సిసి కెమెరాల పర్యవేక్షణలో కొనసాగుతాయని, విద్యార్థులు కేంద్రాలకు గంట ముందు రావాలని అధికారులు, సిబ్బందితో పాటు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు.

# ప్రతి ఎకరాకు పరిహారం అందించాలి

*రామడుగు ప్రభాతవార్త:*

మండలంలో కురిసిన అకాల వర్షాల మూలంగా పంటలు దెబ్బతిన్న ప్రతి ఒక్క రైతు ఎకరాకు పంట నష్టపరిహారం చెల్లించాలని యువజన కాంగ్రెస్ పార్లమెంటరీ మాజీ అద్యక్షులు నాగిశేఖర్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని పలు రైతుల పంట పొలాల వద్ద వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టం సర్వే చేస్తున్నారన్నవిషయం తెల్సుకుని అక్కడికి వెళ్లి వివరాలను అడిగి తెల్సుకున్నారు. ప్రభుత్వం 33% డ్యామేజ్ అయిన పంటలకే పరిహారం చెల్లించాలని నిబంధనలు ఉన్నాయని అధికారులు తెలపడంతో నాగిశేఖర్ అగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు నామమాత్రంగా సర్వ చేసి రాజకీయ అండదండలు ఉన్న కొందరు రైతులను మాత్రమే అర్హులుగా గుర్తిస్తున్నారా.. అని అధికారులనునిలదీశారు. రైతుల పట్ల వివక్ష చూపకుండా పంట నష్టపోయిన ప్రతి రైతును అర్హుడిగా గుర్తించాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో రైతుల తరుపున పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని నాగిశేఖర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



# వీలైనంత త్వరలో సాగునీరందిస్తాం - ఎమ్మెల్యే

*నార్కట్‌పల్లి, ఎప్రిల్ 2 ప్రభాతవార్త*


నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధిపై ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించారని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల కలల ప్రాజెక్టు ఉదయసముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేయించి వీలయినంత త్వరలో సాగు నీరందిస్తామని ఆయన ఆవాభావం వ్యక్తం చేశారు.ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణకు గాను 22 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్లు ఆయన ఈ ప్రకటనలో తెలిపారు.నిధులు మంజూరు చేసిన ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# సిండికేటు వ్యాపారులపై చర్యలేవి...?

- వైన్ షాపుల యాజమానుల సిండికేటు దందా
- అధిక ధరలకు మద్యం అమ్మకాలు
- మద్యం మత్తులో తూగుతున్న ఎక్సైజ్ అధికారులు
- ఫిర్యాదులు బుట్ట దాఖాలేనా...?




సైదాపూర్, ప్రభాతవార్త :




సైదాపూర్ మండల కేంద్రంలోని అంబికా, నాగేంద్ర, శ్రీరామ వైన్స్‌ల యాజమానులు సిండికేటుగా మారి అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారు. మండలంలో మూడు వైన్ షాపులు ఉండగా యాజమానులు సిండికేటుగా మారి ఒక వైన్ షాపును బెల్టు షాపుల నిర్వాహకులకు మద్యం విక్రయించేందుకు కేటాయించి మరో వైన్ షాపులో మాత్రమే మద్యం విక్రయిస్తున్నప్పటికి ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. సైదాపూర్ మండలంలో వైన్స్ షాపు నిర్వాహకులు సిండికేటుగా ఏర్పడి దందాను కొనసాగి స్తున్నారు... అధికారులు పట్టించు కోకపోవడంతో మండలంలోని వైన్ షాపు నిర్వాహకుల సిండికేటు దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతుంది. శ్రీరామ వైన్స్ నిర్వాహకులు అధిక ధరలకు మద్యాన్ని మండలంలోని 26 గ్రామాల బెల్టు షాపులకు విక్రయిస్తున్నారు. దీంతో బెల్టు షాపుల నిర్వాహకులు మరో 30 నుండి 40 రూపాయల వరకు పెంచి అమ్ముతూ మద్యం ప్రియులను దోచుకుంటున్నారు. ఒక్కో క్వాటర్ మందుపై రూ. 30 నుండి 40 వరకు, బీరుపై రూ. 50 వరకు పెంచి అమ్ముతున్న బెల్టు షాపుల నిర్వాహకులను ఇదేంటని ప్రశ్నిస్తే మాకే వైన్స్ యాజమానులు రూ. 10 నుండి 20 వరకు పెంచి అమ్ముతున్నారని పేర్కొంటున్నారు. ఈ విషయంపై గతంలో ప్రజలు ఎక్సైజ్ శాఖ అధికారులకు ఫిర్యారులు చేసిన పట్టించుకోకపోవడంతో వారు దందాను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. అడ్డుకునే అధికారులే అండగా ఉండడంతో సిండికేటు వ్యాపారుల దందాకు అడ్డు ఆదుపు లేకుండా పోయింది.

**- మామూళ్ళ మత్తులో తూగుతున్న ఎక్సైజ్ అధికారులు**

వైన్ షాపుల నిర్వాహకులు సిండికేటుగా మారి లక్షల్లో దోచుకుంటున్న అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరించడం పట్ల మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ దందాను అడ్డుకోవాల్సిన అధికారులే వారికి అండగా ఉండడంతో ఎవరికి ఫిర్యాదు చేయాలో అర్థం కాని పరిస్థితిలో మండల ప్రజలు ఉన్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో వైన్ షాపుల నిర్వాహకులు వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ వారి దందాను కొనసాగిస్తున్నారు. మండలంలోని ఒక్కో గ్రామంలో పదుల సంఖ్యలో బెల్టు షాపులను నెలకొల్పి విక్రయాలు చేస్తున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తుంది. బెల్టు షాపుల నిర్వాహకులు సైతం ఎక్సైజ్ అధికారులకు మామూళ్ళు ఇవ్వడం వల్లనే వారిపై చర్యలు తీసుకోవడం లేదనే అపవాదు లేకపోలేదు.

**- సిండికేటు వ్యాపారులపై చర్యలేవి...?**

వైన్ షాపుల సిండికేటు దందా బహిరంగంగానే సాగుతున్న అధికారులు చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వైన్ షాపు నిర్వాహకుల వద్ద నుండి లక్షల్లో ముడుపులు ముట్టుడం వల్లనే వారిపై చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. గతంలో సిండికేటు, బెల్టు షాపుల నిర్వాహకులపై ఫిర్యాదులు చేసినప్పటికి ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో ముడుపులు ముట్టయనే అనుమానాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు. అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని అధికారులే వారిని వంతపాడుతుండడంతో తప్పని పరిస్థితిలో మద్యం ప్రియులు అధిక ధరలకు మద్యాన్ని కొనుగోలు చేయక తప్పడం లేదు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి ఎమ్మార్పి ధరల కంటే ఎక్కువ ధరలకు మద్యం విక్రయించే వైన్ షాపు నిర్వాహకులు, సిండికేటు దందాపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

**- ఫిర్యాదులు బుట్టదాఖాలేనా..?**

సైదాపూర్ మండల కేంద్రంలో వైన్ షాపుల నిర్వాహకులు సిండికేటుగా మారి వ్యాపారం చేస్తున్నారని అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదు. సిండికేటు వ్యాపారులపై తాము చేసిన ఫిర్యాదులన్ని బుట్టదాఖాలేనా అని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. గతంలో సిండికేటు వ్యాపారుల విషయంపై ఎక్సైజ్ సిఐని వివరణ కోరగా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని చెప్పినప్పటికి ప్రస్తుతం ఆ దిశగా సిఐ పని చేయడం లేదు. అధికారులు అక్రమార్కులకు వంతపాడుతుండడంతో ఏమి చేయాలో తేల్చుకోలేని పరిస్థితి మద్యం ప్రియులు ఉన్నారు.

**- ఎక్సైజ్ సిఐ, సూపరింటెండెంట్‌ను సస్పెండ్ చేయాలి : తిప్పారపు సంపత్**

సిండికేటుగా మారి అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్న వైన్ షాపు నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి. మండలంలో మూడు వైన్ షాపులు ఉండగా ఒక్క వైన్ షాపులో బెల్టు షాపు నిర్వాహకుల కోసమే ఏర్పాటు చేసి ఎమ్మార్పి ధరల కంటే ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారు. మరో రెండు షాపులను ఒకటి చేసి విక్రయాలు జరుపుతున్నారు. మండలంలోని వైన్ షాపు నిర్వాహకుల సిండికేటు దందాపై ఎక్సైజ్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన వారి పట్టించు కోవడం లేదు. ఉన్నతాధికారులు స్పంది హుజూరాబాద్ ఎక్సైజ్ సిఐ, సూపరి ంటెండెంట్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి. సిండి కేటు వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి.

## బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతపై సింగరేణి డైరెక్టర్ సమీక్ష

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతపై సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్ రామగుండం రీజియన్ జిఎంలు, భూపాలపల్లి జిఎం, ప్రాజెక్ట్ ఆఫీసర్లు, ప్రాజెక్ట్ మెనేజర్స్, ప్రాజెక్ట్ ఇంజనీర్లతో ఆదివారం ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో సమీక్షించారు. ఈ సమీక్షలో ఆర్జీ1 జిఎం చింతల శ్రీనివాస్, ఆర్జీ 2 జిఎం మనోహర్, ఆర్జీ 3 జిఎం టివి.రావు, కార్పొరేట్ సేఫ్టీ జిఎం హబీబ్ హుస్సేన్, క్వాలిటీ జిఎం కెవి రావు తదితరులున్నారు.

## కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా తిరుపతి రెడ్డి

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన మారం తిరుపతి రెడ్డిని బిజెపి జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శిగా రాష్ట్ర అధ్యక్షులు నియమించినట్లు హుజురాబాద్ అసెంబ్లీ కన్వీనర్ మాత గౌతం రెడ్డి ఆదివారం తెలిపారు. నా నియామకానికి కృషి చేసిన శాసన సభ్యులు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, మండల అధ్యక్షునికి, మిత్రులు, శ్రేయాభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.






## ఘనంగా సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు

హుజూరాబాద్ రూరల్, ప్రభాతవార్త :



సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలను గౌడ సంఘం నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్డు వద్ద గల సర్వాయి పాపన్న విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్ళ ర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బ్రిటీష్ వారిపై తిరుగు బాటు చేసి దేశానికి స్వాతంత్ర్యం సంపాదించి పెట్టిన వారిలో సర్వాయి పాపన్న ఒకరు అని అన్నారు. తెలంగాణ ప్రాంతాన్ని పట్టిపీడిస్తున్న మొఘల్ పాలకుల ఆరాచకాలను, భూస్వాములు, దొరల గుత్తాధిపత్యాన్ని ఎదిరించి తానే సొంతంగా ఒక రాజ్యాన్ని ఏర్పాటు చేసుకోవడంతో పాటు ఏకంగా గోల్కొండ కోటనే పాలించిన ధీరుడిగా చరిత్రకెక్కిన బహుజన వీరుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాళ్ళపల్లి శ్రీనివాస్, చింత శ్రీనివాస్, పంజాల సదానందం, కక్కెర్ల సారయ్య, మచ్చినక చందు, గోపగాని మహేష్, బుర్ర కుమార్, బొంగోని రవి, పంజాల శ్రీధర్, చీకట్ల శ్రీనివాస్, పిల్లల లక్ష్మయ్య, పంజాల సతీష్, పల్లెల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ I జిఎంను మర్యాదపూర్వకంగా కలిసిన టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి


గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 జిఎంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చింతల శ్రీనివాస్‌ను టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనకు పూలబొకే అందజేసి అభినందనలు తెలిపారు. సింగరేణి ఆసుపత్రిలో సౌకర్యాలను కల్పించాలని, ఈ ప్రాంతంలో కార్మిక కుటుంబాలకు తాగునీటి సమస్యను పరిష్కరించాలని, వర్క్‌షాప్‌లో ప్లేడేలను పునరుద్ధరించాలని, మహిళా కార్మికులకు సంబంధించి ప్రమోషన్ల విషయమై చర్యలు తీసుకోవాలని కోరారు. కలిసిన వారిలో నాయకులు నూనె కొమురయ్య, వడ్డెపల్లి శంకర్, నాగెల్లి సాంబయ్య, సంపత్ రెడ్డి, ప్రవీణ్, సత్యనారాయణ, చెల్పూరి సతీష్, బాలయ్య, మల్లారెడ్డి, జనగామ మల్లేష్, నారాయణ రెడ్డి, అంజయ్య, వినోద్ తదితరులున్నారు.

## కురుమ యువసేన కార్యవర్గం ఏర్పాటు

రామడుగు ప్రభాతవార్త:



మండలంలోని దేశరాజ్‌పల్లి గ్రామంలో ఆదివారం బీరప్ప కురుమ యువసేనా కార్యవర్గాన్ని సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అద్యక్షులుగా వెల్మల మల్లేశంఅద్యక్షులుగా ఏముండ్ల సాగర్, ఉపాధ్యా క్షులుగా మ్యాకల మధు, ప్రధాన కార్యదర్శిగా వెల్మల భరత్, కోశాధికారిగా శ్రీకాంత్, కార్యదర్శిగా ఏముండ్ల సంపత్ తదితరులు నియమితులయ్యారు.

మెటుపల్లి వార్త

# వీర హనుమాన్ విజయయాత్రను విజయవంతం చేయాలి

<u>జగిత్యాల,ప్రభాతవార్త :</u>

విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ జగిత్యాల నగర శాఖ ఆధ్వర్యంలో సోమవారం జరగబోయే వీర హనుమాన్ విజయయాత్ర విజయవంతం చేయాలని జగిత్యాల పట్టణంలోని స్థానిక మడేలేశ్వర స్వామి దేవాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన విఎచ్‌పి నాయకులు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్ మాట్లాడుతూ యావత్ భారతదేశం అంత వీర హనుమాన్ విజయయాత్ర తెలంగాణ ప్రాంతంలో ప్రతి పట్టణం ప్రతి గ్రామంలో వీధి వీధిన జరుగుతున్నదని,సాక్షాత్తు హనుమంతుని యొక్క వారసులుగా హనుమంతుని యొక్క లక్ష్యాన్ని దీక్ష హనుమంతుని యొక్క కర్తవ్యాన్ని ఎలా నిర్వర్తించారు.ఆదర్శంగా తీసుకొని యువత



ముందుకు పోవడం కోసం వీర హనుమాన్ విజయవంతం చేయాలని అన్నారు.దేవాలయ రక్షణకు గోవుల రక్షణకు సాంస్కృతి రక్షణకు దేశ ధర్మరక్షణకు విశ్వహిందూ పరిషత్ బజరంగ్‌ధళ్ నిర్వహిస్తున్న హిందూ బంధువులు,అనుమ దీక్ష స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో శ్రీ పీఠం వ్యవస్థాపకులు ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీశ్రీ పరిపూర్ణానంద స్వామి పాల్గొని హిందూ బంధువు లందరికీ మార్గ నిర్దేశం చేస్తార న్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి నాయ కులు ముదిగంటి రవీంధర్‌రెడ్డి, ఎసిఎస్ రాజు, ఎలగందుల చంద్రశేఖర్,పట్టణ అధ్యక్షులు రాములు, కార్యదర్శి అరుణ్ కుమార్, లింగంపేట్ శ్రీనివాస్, అంకం సుధాకర్,ప్రచార ప్రముఖ బెజ్జంకి సుబాష్,తకుర్ కిషోర్‌సింగ్,బిట్టు గజ్జోజి సంతోష్,కుర్మాచలం సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 30లోపు ఆస్తిపన్ను చెల్లిస్తే 5శాతం రాయితీ

### -మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్

<u>మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :</u>

మెట్‌పల్లి పట్టణానికి చెందిన ప్రజలు ఈనెల 30లోపు ఆస్తిపన్ను చెల్లించి 5శాతం రాయితీ పొందాలని మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్ గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సం.కు సంబంధించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 30 వరకు ఆస్తిపన్ను చెల్లించే వారికి 5శాతం రాయితీ కల్పించిందని ఇట్టి అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సకాలంలో సంబంధిత నల్ల పను న్నలు, ఆస్తి పన్నులు చెల్లించాలని కోరారు.

## నేడు వీర హనుమాన్ విజయ యాత్ర

<u>మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :</u>

పట్టణంలోని ఆరపేట శివాలయం నుండి సాయంత్రం 3.3. గం.లకు వీర హానుమాన్ విజయ యాత్ర ప్రారంభమై ప్రధాన రహదారుల గుండా అయ్యప్ప స్వామి ఆలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించబడునని విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ నిర్వహకులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి యాత్రల హానుమాన్ భక్తులు, హిందూ బంధువులు ఆధిక సంఖ్యలో హాజరై హానుమాన్ విజయ యాత్రను విజయవంతం చేయాలని కోరారు.

## మెట్‌పల్లిలో బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

### -బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

<u>మెట్‌పల్లి - ప్రభాతవార్త :</u>



నేడే పట్టణంలోని వెంకట్‌రెడ్డి గార్డెన్స్‌లో నిర్వహించే బిఆర్ఎస్ (టిఆర్ ఎస్) కార్యకర్తల ఆత్మీయ సమ్మేళ నాన్ని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇట్టి ఆత్మీయ సమ్మేళనానికి జిల్లా ఇంచార్జి కోలేటి దామోదర్‌రావు ముఖ్య అతిథిగా హాజరవునున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క బిఆర్ఎస్ కార్యకర్త హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన చొప్పదండి ఎమ్మెల్యే

<u>మల్యాల, ప్రభాత వార్త:</u>



మల్యాల మండలానికి చెందిన 20 మందికి ఆదివారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సిఎం సహాయనిధి చెక్కు లను అందజేశారు. మండ లానికి చెందిన పలువురు వైద్య చికిత్సల నిమిత్తం సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా 5 లక్షల 87500 విలువ చేసే చెక్కులను మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..... నిరుపేదలకు ఖరీదైన వైద్య సహాయానికి సిఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, మల్యాల సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రామలింగారెడ్డి, నూకపల్లి, ఓబులాపూర్, గొల్లపల్లె, బిఆర్ఎస్ నాయకులు మారంపల్లి నారాయణ, పొన్నం మల్లేశం, కొమురయ్య, ముత్యంపేట ఉప సర్పంచ్ కొండబత్తిని త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న అఖిర హాస్పిటల్ యాజమాన్యం

<u>గొల్లపల్లి,ప్రభాతవార్త :</u>



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఆర్ఎంపి,పిఎంపి అసోసియేషన్ బిల్డింగ్‌లో ఆదివారం రోజు సర్వసభ్య సమావేశం నిర్వహించారు.గొల్లపల్లి మండలంలో ఆత్మకూర్ గ్రామ ఆర్ఎంపి వైద్యుడు వంగ నరేంధర్‌కు గత రెండు నెలల క్రితం యాక్సిడెంట్ జరగగా కరీంనగర్‌లోని అఖిర హాస్పిటల్‌లో రూ.5 లక్షలు కాగా దీనికి హాస్పిటల్ యాజమాన్యం ఆధ్వర్యంలో డా.హనుమ న్యూరో సర్జన్ ఉచితంగా వైద్యం చేసి ఆర్ఎంపి వైద్యుడు నరేంధర్ ప్రాణాలు కాపాడారు.కాగా వారికి ఆదివారం గొల్లపల్లి ఆర్ఎంపి,పిఎంపి మండల అధ్యక్షుడు లక్ష్మినారాయణ,కార్యదర్శి రవి,మండల కోశాధికారి సతీష్,గౌరవ అధ్యక్షులు స్వామిరెడ్డి,మాజీ అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి,నరహరి,ఆర్ఎంపి,పిఎంపి సభ్యుల ఆధ్వర్యంలో అకిరా హాస్పిటల్ యాజమాన్యాన్ని,డాక్టర్‌ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆర్ఎంపి,పిఎంపి మండల అధ్యక్షుడు లక్ష్మినారాయణ మాట్లాడుతూ మాతోటి మిత్రుడు ఆర్ఎంపి వైద్యుడు నరేంధర్ రోడ్డు ప్రమాదానికి గురికావడంతో నరేంధర్‌ను అకిరా హాస్పిటల్‌లో చేర్పించగా హాస్పిటల్ యాజమాన్యం,డాక్టర్ హనుమ న్యూరో సర్జన్,అకిరా హాస్పిటల్ వైద్య బృందం,మా మిత్రుడు నరేంధర్‌ను ప్రాణాపాయ స్థితినుండి కాపాడి రూ.5 లక్షల బిల్లు మాఫీ చేసి మానవత్వం చాటుకున్నందుకు మా గొల్లపల్లి మండల ఆర్ఎంపి,ఎంపిపి వైద్యుల తరపున,నరేంధర్ కుటుంబ సభ్యుల తరపున అకిరా హస్పిటల్ యజమాన్యానికి వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## పోచమ్మ తల్లి గుడి నిర్మాణానికి విరాళాల వెల్లువ

<u>జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:</u>



జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ తల్లి గుడి నిర్మాణానికి అప్పని రాజు రూ. 20,016, పోనగంటి వెంకన్న రూ. 15,116, బండి మల్లయ్య రూ. 10,016 రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణ కమిటి సభ్యులు మాట్లాడుతూ..... దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణ కమిటి సభ్యులు పోల్సాని రాజేశ్వర్ రావు, కనవేన రాజమల్లు, బండారి తిరుపతి, బొజ్జం తిరుపతి రెడ్డి, పర్లపల్లి రమేష్, పర్లపల్లి నాగరాజు, వీర్ల సాంబమూర్తి, గుర్రపు సంపత్ రెడ్డి, ఇటీకాల రవీందర్, పోతరాజు కుమారస్వామి, మాచనపల్లి గ్రామస్థులు, సుమన్ రెడ్డి, కొమురయ్య, సుధాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల పట్టణంలో నిర్మాణం చేసిన షెడ్లను (షాపులను)

### నిజమైన నిరుద్యోగులకు ఇవ్వాలి

### మినీ స్టేడియం చుట్టూ స్థలంలో ఆక్రమించుకున్న రేకుల షెడ్లను తొలగించాలి

<u>జగిత్యాల,ప్రభాతవార్త :</u>



జగిత్యాల పట్టణంలోని పాత బస్టాండు గ్రౌండ్ చుట్టూ ఉన్న షాపులను ఉద్యోగ రిజర్వేషన్ నియమావాళి అనుసరించి షాపు లను కేటాయించాలని ఓబిసి ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ సంక్షేమ సంఘం జగిత్యాల అధ్యక్షులు సూరజ్ శివ శంకర్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జగిత్యాల పట్టణంలోని మినీ స్టేడియం చుట్టూ పాత బస్టాండ్ చౌరస్తా నుండి ప్రభుత్వ జూనియర్ కాలేజి చౌరస్తా వరకు గొల్లపల్లి రోడ్డులో రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా కోట్ల ఆస్తులు,డబ్బులు ఉన్నవారికి అక్రమంగా దాదాపు 150 షెడ్లను (షాపులను) ఇటు నాయకులు,అటు అధికారులు గుట్టుచప్పుడు కాకుండా అప్పచెప్పినారు.షాపులు నడుపువారు వీటిని ఒక్కొక్కరు రూ.1,50,000/- నుండి రూ.2,00,000 వరకు అమ్ముకుంటున్నారు.ఇట్టి షాపులను తొలగించి ఇట్టి స్థలంలో ప్రభుత్వం చిన్న షాపులు నిర్మాణం చేసి వీటితో పాటు ఓల్డ్ హై స్కూల్ ముందు నిర్మాణం చేసిన షెడ్లను కలిపి 150 షెడ్లను రాజ్యాంగం కల్పించిన ఉద్యోగ నియమాకాల రిజర్వేషన్ నియమావళిని అనుసరించి ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీ కులాల వారికి షెడ్లను కేటాయించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఓసి,బిసి,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ సంక్షేమ సంఘం నాయకులు మీసాకు అహ్మద్ ఎనుగుర్తి ప్రసాద్ లచ్చన్న,భూమయ్య, మల్లికార్జున్, సుదర్శన్,తదితరులు ఉన్నారు.

## ఓదెల మల్లన్న కు మొక్కులు చెల్లించుకున్న ఏసిపి దంపతులు

<u>ఓదెల, ప్రభాత వార్త:</u>



పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి ఆలయంలో ఆదివారం జాతర దినం కావడంతో స్వామివారికి మొక్కులు చెల్లించు కోవడానికి సతి సమేతంగా దేవాల యానికి వచ్చిన బెల్లంపల్లి ఏసిపి సదయ్య దంపతులు ఈ సందర్భంగా దేవాలయానికి వచ్చిన ఏసిపి కుటుంబ సభ్యులకు అర్చక బృందం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి నదర్‌పట్నం వేసి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఏసిపి సదయ్య దంపతులకు ప్రధాన అర్చకులు డి. వీరభద్రయ్య స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏసిపికి పోత్కపల్లి ఎస్ఐ ఏ. మహేందర్ యాదవ్, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# జగిత్యాల వార్త

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 313 వర్ధంతి

## నివాళులర్పించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కలెక్టర్ సమీకృత సముదాయ కార్యాలయంలో జిల్లా బిసి వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వారి 313వ వర్ధంతి కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ డా.గొల్లపల్లి చంద్రశేఖర్‌గౌడ్,జాయింట్ కలెక్టర్ బిఎస్ లతతో,గౌడ కులస్తుల అందరితో కలిసి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

చైర్మన్ మాట్లాడుతూ.....

ముందుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వారి జయంతి,వర్ధంతిని అధికారికంగా నిర్వహించినందుకు గాను ధన్యవాదాలు తెలిపారు.సర్వార్ పాపన్న గౌడ్ పుట్టుకతోని రాజు కాదు మామూలుగా గౌడ కుటుంబంలో జన్మించిన వారు,వారు రోజువారిగా తాటి చెట్లు ఎక్కుతూ జీవనం సాగించేవారు.తన చుట్టూ ఉన్న బడుగు బలహీన వర్గాలను అందరికీ



కూడగట్టుకుని వారితోనే ఒక మహాసైన్యాన్ని ఏర్పాటు చేసుకొని గోల్కొండ ఖిల్లను ఏలిన మహారాజుగా పేరు ప్రతిష్టలు పొందిన వారు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు.

అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ.....

సర్వాయి పాపన్న బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడి రాజ్యాధికారం సాధించి పెద్ద వాళ్లను కొట్టి పేదవాళ్లకు పంచడం జరిగింది.బడుగు బలహీన వర్గాలు వారందరూ కలిసి మెలిసి వారిని స్ఫూర్తిగా తీసుకొని వారి కుల సంఘాలు అభివృద్ధి చేసుకో వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ అధికారి సాయిబాబా, మెప్మా ఎవో దుర్గపు శ్రీనివాస్ గౌడ్,సిబ్బంది,జిల్లా గౌడ గోప అఫిషియన్స్ అండ్ అసోసియేషన్ గోపాల కుటుంబ సభ్యులు గుర్రం సత్యనారాయణ గౌడ్,బాలుసాని సత్తయ్యగౌడ్, తిరుమల సదాశివ గౌడ్,చిరంజీవి గౌడ్,నేరెళ్ల మల్లేషం గౌడ్, దుర్గపు శ్రీనివాస్‌గౌడ్, కొత్తకొండ ధీరజ్‌గౌడ్, నేరెల కిరణ్‌గౌడ్, బుర్ర కిషోర్ గౌడ్, గొల్లపల్లి రాజు గౌడ్, సంధ్య,సింగ మహేష్‌గౌడ్, ముప్పం భూమయ్య గౌడ్,కరబూజ రవీందర్‌గౌడ్, భూసారపు శ్రీనివాస్ గౌడ్,పోతు గంటి వెం కటేశ్వర్లుగౌడ్, చిలివేరి గంగాధర్ గౌడ్,అనుపురం శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ రవి, జిల్లా గౌడ కార్యవర్గ సభ్యులు మాజీ సర్పంచ్ శేఖర్,నల్లురి రాజా గౌడ్,గౌడ సంఘం అధ్యక్షులు రమేష్,నేరెళ్ల మల్లేషంగౌడ్, కొత్తకొండ అంజయ్య గౌడ్, మల్లేషంగౌడ్, రవి గౌడ్,వంజల తిరుపతి గౌడ్, కొత్తకొండ అంజయ్య,నేరెళ్ల మల్లేషం,గుర్రం సత్య నారాయణగౌడ్,దార్లపు శ్రీని వాస్‌గౌడ్, సదాశివ గౌడ్,కె.రవీందర్‌గౌడ్, సత్తయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బెనిఫిట్ ఆఫ్ డౌట్ వివరణ

### న్యాయవాది హరి అశోక్ కుమార్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



న్యాయ వ్యవస్థలో బెనిఫిట్ ఆఫ్ డౌట్ అంటే ఏమిటి.?అనే అంశంపై పలువురు వివరణ కోరుతున్నందున ప్రజల సమాచారం కోసం టిబిసి జెఏసి లీగల్ సెల్ గౌరవ అధ్యక్షుడు,న్యాయవాది హరి అశోక్‌కుమార్ ఇలా వివరించారు.ముద్దాయి గత చరిత్ర మంచిగా ఉండి అతను అలాంటి నేరం చేసే అవకాశం తక్కువ అని న్యాయ మూర్తి అభిప్రాయపడితే, సాక్ష్యాధారాలు సరిగా లేనందున ముద్దాయి నచ్చిలతపై ఆధారపడి అతన్ని నిర్దోషిగా విడుదల చేయవచ్చు.అలా నిర్దోషిగా భావించ దానికి ఆధారమైన కారణాన్ని బెనిఫిట్ ఆఫ్ డౌట్ అని అంటారు.ఆ వ్యక్తి ఖచ్చితంగా నేరం చేశాడని నిరూపించబడని పరిస్థితుల్లో అతడు చేసే ఉంటాడు.అని కాక బహుశా అతను చేసి ఉండడు అని ఆలోచించ మంటుంది. జూరీస్ ప్రుడెన్స్ అలా ముద్దాయి వైపు మంచిగా ఆలోచించి తీర్పు చెప్పడమే బెనిఫిట్ ఆఫ్ డౌట్ వందమంది దోషులు తప్పించుకున్నాయా పర్వాలేదు గాని ఒక్క నిర్దోషికి శిక్ష పడకూడదని అన్న న్యాయ వ్యవస్థ సిద్ధాంతంను వివరించారు.

## ఈనెల 5వ బ్రహ్మంగారి నాటక ప్రదర్శన

జగిత్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల శ్రీ బ్రహ్మంగారి నాటక కళా పరిషత్ వారిచే ఏప్రిల్ 5 బుధవారం రాత్రి 9 గంటలకు స్థానిక అంగడి బజార్ యందు శ్రీ బ్రహ్మంగారి నాటక ప్రదర్శన కలదని నిర్వాహకులు వంగల భాస్కర్ తెలిపారు. శనివారం దీనికి సంబంధించిన కరపత్రాలను భారత్ సురక్ష సేవా సమితి అధ్యక్షుడు ఎసిఎస్ రాజు,కళాశ్రీ అధినేత గుండేటి రాజు,అక్కినపల్లి కాశినాథం,ఎల్ శేఖర్‌లు ఆవిష్కరించారు.జగిత్యాల పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని నాటకాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బ్రహ్మంగారి కళ్యాణం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

## న్యూ మిలీనియం ప్లే స్కూల్ లో ఘనంగా ట్రెడిషనల్ వేడుకలు

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలీనియం ప్లే స్కూల్ లో శనివారం విద్యార్థులకు ట్రెడిషనల్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. న్యూమిలీనియం స్కూల్ పాఠశాల కరస్పాండెంట్ ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, ప్రిన్సిపల్ వరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో పిల్లలకు తెలుగువారి సంస్కృతి, సాంప్రదాయాలపై అవగాహన ఉండాలనే సంకల్పంతో ఈ ట్రెడిషనల్ డే కార్యక్రమాన్ని నిర్వహించామని దీని ద్వారా విద్యార్థులకు మన సంప్రదాయం పద్ధతులు అలవాటు పడతారని వారు అన్నారు. నేటి ఫ్యాషన్ ప్రపంచంలో జీన్స్ టీ షర్ట్స్ ధరించి మన సంప్రదాయాలను మర్చిపోతున్నారని వాటిని గుర్తుచేసే విధంగా పిల్లలకు మన సంప్రదాయాలకు అనుకూలంగా దుస్తులను ధరింపజేసి కన్నుల పండుగ ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని పిల్లలందరూ కూడా చక్కగా తెలుగువారి సాంప్రదాయాలకు అనుగుణంగా తయారై వచ్చారని వారు అన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు పిల్లలకు ఒక్కొక్క పండుగ గురించి వివరించి చెప్పడం ఈ కార్యక్రమంలో ప్రత్యేకత. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ వరుణ్ రెడ్డి, టీచర్లు లావణ్య గౌరీ, మాధవి, శారద, మినహాజ్, మమత, స్వప్న, పావని, రాజేశ్వరి, కిరణ్, శివ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ముగిసిన 72వ భగవద్గీత శిక్షణా తరగతులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :





జగిత్యాల పట్టణంలోని గంజ్‌రోడ్‌లో గల ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం గీతా భవన్‌లో గీతా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో,గత 15 రోజుల క్రితం మెట్‌పల్లికి చెందిన చీలమంతుల చక్రవతి గురూజీ గారిచే ప్రారంభించబడిన 72వ భగవద్గీత పఠన శిక్షణ తరగతులు పండగ వాతావరణం సంతరించుకొని ఎంతో ఆనందంగా ముగిశాయి.ప్రముఖ జ్యోతిష్య,వాస్తు, పౌరాణిక పండితులు,నంబి వేణుగోపాల చార్య కౌశిక ముఖ్య అతిథిగా పాల్గొని మంగళ శాసనాలను అందించారు.ఓం తత్ సత్ అనే పదం సంకల్ప వ్యాకమని,గ్రంథ పఠనం తర్వాత ఎలాంటి దోషాలు ఉన్నా,క్షమించమని వేడుకొనే వాక్యమని తెలిపారు.మనకు తెలియని విషయాలు వేదాలలో దొరుకుతాయని,వేదంలో జ్ఞానం నిక్షిప్తమై ఉందని,శ్రద్ధ లేకుండా పనిచేస్తే ఫలితం ఉండదని,సత్సంగత్వం శ్రద్ధతో పనిచేస్తే మోక్షం సిద్ధిస్తుందని,శ్రీకృష్ణ పరమాత్మ చెప్పిన విషయాలను విశదీకరించారు.భగవద్గీత పోటీలలో పాల్గొన్న మాతలు,పురుషులకు,బహుమతులు ప్రధానం చేశారు.కార్యక్రమ అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈనాటి కార్యక్రమంలో గీతా భవన్ కార్యదర్శి పాంపట్టి రవీంధర్,జిడిగె రాము,కోటగిరి చంద్రశేఖర్,చీల మంతుల పద్మావతమ్మ,తీల మంతుల శివరాం,ఎన్నాకుల ప్రభాకర్, కోటగిరి అశోక్,సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, మెట్‌పల్లి,కోరుట్ల పట్టణాలకు చెందిన వందలాది మంది భక్తులు,రెండు పట్టణాలకు చెందిన సత్సంగ్ సభ్యులు ఈనాటి భగవద్గీత శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా కిడ్స్ డే సంబరాలు

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని విద్యోదయ విద్యాసంస్థల ఆధ్వర్యంలో శనివారం రాత్రి కిడ్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ యేబూషి రామస్వామి ముఖ్య అతిథిగా హాజరై అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నపిల్లల నృత్యాలు చూపరులను ఎంతో ఆకర్షించాయి. పాఠశాల కరస్పాండెంట్ యేబూషి రామస్వామి మాట్లాడుతూ.... విద్యోదయ విద్యాసంస్థలను స్థాపించి ఈ విద్యా సంవత్సరంతో 30 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఈ 30 సంవత్సరాలలో అనేక మంది విద్యార్థిని, విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందించి అసాధారణ ఫలితాలను సాధించామని అన్నారు. ఇక ముందు కూడా అదే బాటలో నడుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ యేబూషి రామస్వామి, డైరెక్టర్లు యేబూషి జ్యోతి, యేబూషి ఆర్యన్ కౌశిక్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 24 గంటల నిర్విరామ హనుమాన్ చాలీసా పారాయణం

బుగ్గారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం వెల్గొండ గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ దేవస్థానంలో శనివారం సాయంత్రం ఐదు గంటల నుండి ఆదివారం సాయంత్రం ఐదు గంటల వరకు నిర్విరామ 24 గంటలు భక్తి శ్రద్ధలతో హనుమాన్ దీక్ష స్వాములు భక్తులు పాల్గొని హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాదె తిరుపతి,టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చీపురుశెట్టి రఘుపతి,ఆలయ కమిటీ సభ్యులు చెట్ల పవన్,పైడి సత్యం,చెట్ల మహేష్,లింగం వెంకటేశ్వర రెడ్డి,అక్కల రాయమల్లు,కాసర్ల నరేష్,హనుమాన్ దీక్ష స్వాములు, గురు స్వాములు, కొరుకంటి నరేష్‌స్వామి,సిరికొండ చిలుకయ్యస్వామి, దావనపల్లి పోచరాజు,గ్రామ ప్రజలు,యువత,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## యువతిని రక్షించిన మల్యాల బ్లూకోర్ట్ పోలీసులు

మల్యాల, ప్రభాత వార్త:



తనకు పెళ్ళి కావడం లేదని జీవితంపై విరక్తి చెంది రైలు కిందపడి చనిపోవడానికి వెళ్ళిన ఓ యువతి (22)ని మల్యాల బ్లూకోర్టు పోలీసులు తక్షణమే స్పందించి రక్షించారు. ఆదివారం మల్యాల ఎస్ఐ మంద చిరంజీవి తెలిపిన వివరాల మేరకు జగిత్యాలలోని బేడ బుడగ కాలనీకి చెందిన యువతి బోళ్ళు అమ్ముకుంటూ వ్యాపారం చేసుకుంటూ ఉండేది. ఈమె తనకు పెళ్ళి కావడం లేదని, జీవితం పై విరక్తి చెంది మల్యాల క్రాస్ రోడ్ వద్ద గల రైలు పట్టాల వద్ద ఉండి తాను చనిపోతున్నానని, సోదరునికి ఫోన్ చేసింది. దీంతో సోదరుడు 100 కు డయల్ చేశారు. వెంటనే స్పందించిన పోలీసులు మల్యాల పోలీస్ బ్లూకోట్ పోలీసులకి సమాచారం అందించగా వారు సిడిఆర్ పోలీసులు మహేష్, రాజశేఖర్ లకు సమాచారం అందించగా వారు వెంటనే బాధితురాలు లోకేషన్ ని గుర్తించి వివరాలు తెలిపారు. దీంతో బ్లూకోర్ట్ విధులు నిర్వహిస్తున్న కనకయ్య, తిరుపతి గౌడ్‌లు యువతి ఆచూకీ తెలుసుకుని ఆమెను పోలీస్ స్టేషన్ కి తరలించి ఆమె తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ చేసి అప్పగించారు.

# ప్రైవేటు విద్యాసంస్థలపై అసత్య ప్రచారాలు మానుకోవాలి

**- విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే మా లక్ష్యం...**

**- ఏబీవీపీ కార్యకర్తలు పాఠశాలపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించిన ట్రస్మా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



తంగళపల్లి మండల కేంద్రంలోని సరస్వతి పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదిత పాఠశాలల యాజమాన్య సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు. కార్పోరేట్ పాఠశాలల వలే లక్షలకు లక్షలు వసూలు చేయడం లేదని స్పష్టం చేశారు. 2022-23 విద్యా సంవత్సరం చివరి దశలో విద్యార్థులను ఫీజులు అడిగితే దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు. పాఠశాలల నిర్వహణ, ఉపాధ్యాయుల జీతభత్యాలు, అద్దెలు తదితర ఖర్చులు యాజమాన్యానికి ఉంటాయని గుర్తు చేశారు. సమాజంలో కావాలని కొందరు వ్యక్తులు ప్రైవేటు పాఠశాలలపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇటువంటి చర్యలను మానుకోవాలని అన్నారు.

**25 సంవత్సరాలుగా విద్యాసంస్థలు నడుపుతున్నా...**

**- పాఠశాలపై బురదజల్లే ప్రయత్నం ఇది**

**- కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్**

ఈ నెల 31వ తేదీన తమ పాఠశాలకు చెందిన విద్యార్థిని ఫీజు విషయంలో బస్సు దింపిన సంఘటనపై కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ స్పందిస్తూ అది కొంతమంది కావాలని చేసిన దుష్ప్రచారమని అన్నారు. ఈ సంఘటన సోషల్ మీడియాలో వైరల్ అయిన నేపథ్యంలో డిఈవో, ఎంఈవోలు పాఠశాలలకు వచ్చి వివరాలు కూడా సేకరించారని అన్నారు. ఫీజుల విషయంలో విద్యార్థులు తల్లిదండ్రులను ఫోను ద్వారా సంప్రదించి ఫీజులు తీసుకుంటున్నామని అన్నారు. పాఠశాల ఫీజు విషయంలో పిల్లలను ఎలాంటి ఇబ్బందులకు గురిచేయడం లేదని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతోనే గత 25 సంవత్సరాలుగా విద్యా సంస్థలు నడుపుతున్నామని అన్నారు. మా విద్యాసంస్థలు ప్రభుత్వ ఆమోదిత అనుమతితోనే నడుస్తున్నాయని అన్నారు. తొందరపడి ఏబీవీపీ విద్యార్థి నాయకులు వచ్చి పాఠశాలను ధ్వంసం చేయడం ఆందోళనకు గురిచేసిందని అన్నారు. పాఠశాలలో అన్ని వసతులు ఉన్నాయని ఇది అందరూ గమనించాలని అన్నారు.

**గత పది సంవత్సరాలుగా ఈ పాఠశాలలో మా పిల్లలను చదివిస్తున్న**

గత పది సంవత్సరాలుగా ఈ పాఠశాలలో మా పిల్లలను చదివిస్తున్న.. పాఠశాల యాజమాన్యం తరపున ఫీజుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేవు అని విద్యార్థుల తల్లిదండ్రులు అన్నారు. ఈ సమావేశంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, సిరిసిల్ల మండల అధ్యక్షులు శ్రీనివాస్, తంగళపల్లి మండల అధ్యక్షుడు రాజనర్సు, బుర్ర శ్రీనివాస్, నాగుల శ్రీనివాస్, తుపాకుల సత్యం, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## శిరీష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**- వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



తంగళపల్లి మండలంలోని రామచంద్రాపూర్ గ్రామంలో శిరీష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో గ్రామస్తులందరికీ రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన శిరీష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శ్రీనాథ్, హేమలత, లీలా శిరీషా గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుడికి పురస్కారం

*చందుర్తి, ప్రభాతవార్త :*



చందుర్తి మండలం ఎన్గల్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న అక్కపల్లి యాదగిరి గౌడ్ 2023 జాతీయ ఉగాది పురస్కారాన్ని ఆదివారం అందుకున్నారు. చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభ కళావేదికలో అవార్డును అందుకున్నారు. నటుడిగా, గాయకునిగా, మిమిక్రీ ఆర్టిస్ట్‌గా 2023 తెలుగు వెలుగు సాహితీ వేదిక ద్వారా 2023 ఉగాది జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లాక్య, ఉపాధ్యాయులు అభినందించారు.

## అక్కపల్లి చెరువు గండి పూడ్చివేత

*గంభీరావుపేట, ప్రభాతవార్త :*



గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలోని అక్కపల్లి చెరువు గండిని ఆదివారం పూడ్చివేశారు. శనివారం సాయంత్రం అక్కపల్లి చెరువుకు ప్రమాదవశాత్తూ గండిపడి నీరు పంట పొలాలకు ప్రవహించింది. ఎగువ మానేరు ప్రాజెక్టు కుడి కాలువ ద్వారా అక్కపల్లి చెరువులోకి నీరు చేరుతుంది. చెరువు సామర్థ్యం తెలుసుకోకుండా నీటిని విడుదల చేయడం సామర్థ్యం మించి చెరువులోకి నీరు చేరడంతో చెరువుకు గండి పడినట్లుగా రైతులు వాపోతున్నారు. విషయం తెలుసుకొని వెంటనే చెరువుకు ప్రవహించే కుడి కాలువ షట్టర్లను మూసివేశారు. తదనంతరం ప్రొక్లైన్ సాయంతో గండిని పూడ్చారు. గండితో పొట్ట కొచ్చిన తమ పంట పొలాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంతోనే ఇలా జరిగిందని రైతులు బాహాటంగా ఆరోపిస్తున్నారు. నష్టపోయిన పంట పొలాలపై సర్వే నిర్వహించి నష్టపరిహారం ఇప్పించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా గండి పడిన చోట తాత్కాలికంగా కాకుండా శాశ్వత మరమ్మతులు చేపట్టాలని ప్రాంత రైతులు కోరుతున్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఏనుగు మనోహర్‌రెడ్డి

*వేములవాడ, ప్రభాతవార్త :*



వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో అనారోగ్యంతో మరణించిన ఎడపెల్లి బుచ్చయ్య కుటుంబాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి ఆదివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెల్మ బాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ తలారి సురేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఎడపెల్లి విష్ణు, పార్టీ నాయకులు ఎడపెల్లి స్వామి, నాగరాజు, కాదాసు అనిల్, గంగరాజు శ్రీధర్, గోస్కుల వేణు తదితరులు పాల్గొన్నారు




## 8పదుల పుస్తక అవిష్కరణ

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :*



8పదుల పుస్తక అవిష్కరణను చేనేత వస్త్ర వ్యాపార సంఘం భవనంలో సాహిత సమితి అధ్వర్యంలో అదివారం అవిష్కరించారు. ఈ సందర్భంగా జనపాల శంకరయ్య మాట్లాడుతూ మడుపు రత్నాదేవి తన యొక్క 8పదుల అనుభవంలో అక్కడక్కడ చోటు చేసుకున్న అంశాలను కవితాలు రచించినదని అన్నారు. సిరిసిల్ల సాహితి సమితి అంటనే బలమైన సంఘం అన్నారు. యువకులతో పోటిపడడం అశ్చర్యం అన్నారు. జన చైతన్యంలో స్త్రీ శక్తిని మేలుకొల్పాలన్నారు. గతంలో మండేపల్లి ఎల్లమ్మ కథ పుస్తకన్ని రాసిందన్నారు. ఈ కార్యక్రమంలో గుజ్జే తార, రాపెల్లి లక్ష్మినారయణ, విశ్రాంతి ట్రెజరి అధికారి తుంకిమెట్ల అనందము, ఎల్లయ్య, రాజిరెడ్డి, శోభరాణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీర హనుమాన్ శోభ యాత్ర

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :*



విశ్వ హిందు, భజరంగ్ దళ్ అధ్వర్యంలో వీర హనుమాన్ శోభ యాత్రను అదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైశ్యభవన్, నేతన్న చౌరస్తా నుండి శోభయాత్రను పాతబస్టాండ్, వేంకటేశ్వర అలయం, గాందిచౌక్ మీదుగా శోభాయత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర భజరంగ్ దళ్ కన్వీనర్ శివరాములు హజరయ్యారు. ఈ సందర్భంగా శివరాములు వ్యక్త మాట్లాడుతూ హిందు దర్మ రక్షించబడినప్పుడు దేశం సుభిక్షంగా ఉంటుందని అన్నారు. భజరంగ్ దళ్ ఏ పార్టీకి వ్యతిరేకం కాదు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు లగ్గిశేట్టి శ్రీనివాస్, చేపురి అశోక్, లింగముర్తి, సంతోష్, హరికృష్ణ, రాహుల్, గౌతమి, క్రాంతి, అభినంద్‌కు, బాలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి

*రాయికల్, ప్రభాతవార్త :*



రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 313వ వర్ధంతి సందర్భంగా కొబ్బరికాయలు కొట్టి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ నిరంకుశ పాలనను ఎదిరించి ఖిలాషాపూర్ కేంద్రంగా రాజ్యాన్ని స్థాపించిన విప్లవ జ్వాల సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సామల్ల లావణ్య వేణు, ఎంపిటిసి రాధ ఆదిరెడ్డి, ప్యాక్స్ చైర్మన్ కొప్పెల మహిపతిరెడ్డి, మాజీ సర్పంచులు నీరటి శ్రీనివాస్, నారాయణగౌడ్, గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్‌గౌడ్, సత్యనారాయణగౌడ్, సీనియర్ గౌడ నాయకులు, గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఛత్రపతి సర్దార్ సర్వాయి పాపన్న

- మంత్రి గంగుల కమలాకర్





**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త :** సర్వాయి పాపన్న ఆశయ సాధకుడు తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ అని, గోల్కొండ కోటపై జెండా ఎగురవేసిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని రాష్ట్ర బిసి సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఆదివారం కరీంనగర్‌లో సర్వాయి పాపన్న 313వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి మంత్రి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ పాపన్న గౌడ్ పోరాట పటిమను, ఆయన పౌరుషాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. సర్వాయి పాపన్న జయంతి, వర్ధంతి కార్యక్రమాలను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. 300 సంవత్సరాలకంటే ముందే బహుజన రాజ్యం కోసం గోల్కొండ కోటను అధిరోహించి గోల్కొండ సింహాసనాన్ని వశపర్చుకున్న బడుగు, బలహీన వర్గాల నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న అని గుర్తు చేశారు. పాపన్న గౌడ్ ఒక గౌడ కులానికే కాకుండా బిసి సామాజిక వర్గానికి, అన్ని కులాలకు సహకరించిన ధీరుడని, పెత్తందారులను ఎదిరించి పేద ప్రజలకు అండగా నిలిచి ఆదుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునిల్‌రావు, జడ్పీ ఛైర్ పర్సన్ కనుమల్ల విజయ, సుడా ఛైర్మన్ జి.వి.రామకృష్ణ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, బిఆర్ఎస్ కరీంనగర్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ ఎమ్మెల్యే కోడూరు సత్యనారాయణ గౌడ్, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సంఘం నాయకులు గణగాని సత్యనారాయణ గౌడ్, సింగం సత్తయ్య గౌడ్, కట్ట సత్తయ్య గౌడ్, గౌడ శంఖారావం పత్రిక ఎడిటర్ శ్రీనివాస్ గౌడ్, తరుణ్ గౌడ్, కార్పొరేటర్‌లు కోటగిరి భూమాగౌడ్, గుగ్గిళ్ల జయశ్రీ, ఐలేందర్ యాదవ్, ముత్యం శంకర్ గౌడ్ పాల్గొన్నారు.

# నాయిని చెరువు మట్టిని దోచేస్తున్న మట్టి మాఫియా

- ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా చెరువులో మట్టి తరలింపు
- ప్రభుత్వ ఆదాయానికి గండి
- సెలవు దినాల్లో రెచ్చిపోతున్న మట్టి మాఫియా
- ఇంత జరుగుతున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు

**జమ్మికుంట, ప్రభాత వార్త:** అడిగే వారు లేరని..... ఎదురు చెప్పేవారు అసలే లేరని....... అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని అక్రమ మట్టి దందాకు తెరలేపిన మట్టి బకాసురులు, జమ్మికుంట నాయిని చెరువులో నుండి సెలవు దినాలు వచ్చాయంటే చాలు యదేచ్ఛగా ఉదయం ఐదు గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు వేల ట్రిప్పుల మట్టిని అక్రమంగా దోచేస్తూ లక్షల రూపాయలు దండుకుంటున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే సదరు వ్యక్తులను, రైతులను సైతం జెసిబి ఓనర్లు భయబ్రాంతులకు గురి చేస్తూ భౌతిక దాడులకు తెగబడుతున్నారని పలువురు ఆరోపించారు. మట్టి మాఫియా కు, అధికారులకు మధ్య సంబంధాలు అనువుగా ఉండడంతో మద్ధతు తెలుపుతున్న అధికారులు, జర్నలిస్టులు వస్తున్నారనే సమాచారాన్ని పసిగట్టి జెసిబి యాజమాన్యాలకు ముందుగానే ఉప్పందిస్తూ సదరు మట్టి మాఫియాకు చేదోడు వాదోడుగా నిలవడం పై పలువురు పెదవి విరుస్తున్నారు. వీరికి తోడుగా అధికార పార్టీ నేతలు కూడా ఈ అక్రమ దందాతో లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని పలువురు పట్టణవాసులు





చర్చించుకుంటున్నారు. జర్నలిస్టులకు సామాన్య ప్రజల నుండి సెలవు రోజున విపరీతమైన మట్టి రవాణా జరుగుతుందని ఫోన్లు రావడం జరుగుతుంది. ఆదివారం కూడా ఫోన్లు రావడంతో జర్నలిస్టుల బృందం ఘటన స్థలానికి వెళ్ళి మట్టి తోడుతూ దృశ్యాలను ఫోటోలు తీసి వారితో మాట్లాడే ప్రయత్నం చేయగా వారు అక్కడి నుండి పారిపోవడం జరిగింది. అక్కడే ఉన్న స్థానిక రైతులు మాట్లాడుతూ.... ఇది ప్రతి ఆదివారం జరుగుతున్న తంతు ఇప్పటికే దాదాపు సుమారు రెండు నుంచి నాలుగు వేల ట్రిప్పుల మట్టిని అక్రమంగా తరలించారని వీరిని అడ్డుకునే వారే లేరని వారు ఆవేదన చెందారు. ఒక రైతు తనకు ఒక రెండు ట్రిప్పుల మట్టి కావాలని అడిగితే నాకు కొర్రీలు పెట్టే రెవెన్యూ శాఖ, నీటి పారుదల శాఖ అధికారులు వేలాది ట్రిప్పుల మట్టి అక్రమ రవాణా జరుగుతుంటే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులను చూస్తే ఆశ్చర్యమేస్తుంది, ఇంత జరిగిన ఏ ఒక్క అధికారి కనీసం స్పందించకపోవడం గతంలో ఇదే మట్టిపై మీడియాలో ఎన్నో కథనాలు రాసినప్పటికి ఒకరిపై కూడా చర్య తీసుకోకపోవడం శోచనీయం, మీడియా అంటే కనీస విలువ లేదు. ఏం చేస్తారో చేసుకోండి ఏం రాస్తారో రాసుకోండి. మిమ్మల్నీ అడ్డుకునే వారు లేరు అంటూ మట్టి మాఫియా ఆగడాలు మితిమీరిపోతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి చట్టపరంగా వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే ఆర్ఎఫ్‌సిఎఫ్ పునఃప్రారంభ చర్యలు

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** కాంగ్రెస్ హయాంలోనే ఆర్ఎఫ్‌సిఎఫ్ పునఃప్రారంభ చర్యలు జరిగాయని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. 14వ డివిజన్ అధ్యక్షులు బుర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో యాత్ర ఆదివారం జరిగింది. ముఖ్య అతిథిగా మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హాజరై డివిజన్‌లోని ప్రతి గడపగడపకు తిరుగుతూ ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతూ, కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. కాంగ్రెస్ హయాంలోనే ఆర్ఎఫ్‌సిఎల్ పునఃప్రారంభానికి చర్యలు జరిగితే ఇప్పుడున్న రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తామే చేశామంటూ గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు. ఇక ఇక్కడి ఎమ్మెల్యే ఇదే అదునుగా తన అనుచరులతో ఉద్యోగాలు ఇప్పిస్తానని నిరుద్యోగులకు మాయ మాటలు చెప్పించి, నమ్మించి లక్షలాది రూపాయలు వసూలు చేసి మోసం చేశారని, వసూలు చేసిన డబ్బులను తిరిగి పూర్తి స్థాయిలో చెల్లించాలని డిమాండ్ చేశారు. మోసపోయిన బాధితులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ అండగా ఉంటుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో తనకు ఒకసారి అవకాశం కల్పించి ఎమ్మెల్యేగా గెలిపించాలని, రామగుండం ప్రజల సమస్యలను పరిష్కరించి, అభివృద్ధిలో రాష్ట్రాన్ని ముందు వరుసలో నిలుపుతానని అన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్పొరేటర్లు, ఎస్సీ, బిసి, మైనారిటీ మహిళా విభాగం, ఎన్ఎస్‌యుఐ, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# హనుమత్ వాహనసేవలో ఊరేగిన రాములోరు



**ప్రభాతవార్త, ఇల్లందకుంట:** అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో బ్రహోత్సవాలలో భాగంగా ఆదివారం సీతాసమేత రాములవారిని మేళతాళాలు, భాజాబజంత్రీలు, మంగళవాయిద్యాలు, పండితుల వేద మంత్రోత్సరణల మధ్య హనుమత్ వాహనసేవను నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారిని ప్రధాన మందిరం చుట్టూ ఊరేగించారు. ఈ మహత్తర సన్నివేశంలో పాల్గొనడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఆలయ ప్రాంగణం శ్రీరామనామ స్వరణతో మారు మ్రోగింది. హనుమత్ వాహనంలో సీతాసమేత శ్రీరామచంద్రమూర్తిని చూసిన భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్‌చార్జ్ ఈవో ఉడుతల వెంకన్న, ఆలయ అర్చకులు రామాచార్యులు, వంశీధరాచార్యులు, నవీన్ శర్మ, జూనియర్ అసిస్టెంట్లు కావటి మోహన్, రవి, రాజయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి విషయంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శం

- రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



**ధర్మపురి, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందేవిధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరం కృషిచేస్తున్నారని రాష్ట్రం అభివృద్ధి విషయంలో తెలంగాణ దేశానికే ఆదర్శమని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధర్మపురి మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహస్వామి గార్డెన్‌లో ఆదివారం నియోజకవర్గస్థాయి బిఆర్ఎస్ కు చెందిన కార్యకర్తలు, నాయకులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారందరూ ఒక కుటుంబ సభ్యుల్లాంటి వారని, కార్యకర్తలు, నాయకులందరూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషిచేయాలని, ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరికి చేరేలాగా శ్రద్ధ వహించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో చేపడుతున్న అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని ప్రతిఒక్కరూ ప్రత్యక్షంగా చూస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెడుతున్న పథకాలను ఇతర రాష్ట్రాల్లో సైతం అమలు చేసేందుకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేకనే దుష్ప్రచారానికి పాల్పడుతున్నారని విమర్శించారు. కేంద్రంలో ఎనిమిదేళ్ల బిజెపి పాలనలో ఎలాంటి అభివృద్ధి జరిగింది లేదని, కేవలం మతాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. బిజెపి పార్టీ మతంతో పాటు దళితులకు సైతం వ్యతిరేకంగా వ్యవహరిస్తారని స్వార్థపూరిత రాజకీయాల కోసమే వాటిని అడ్డుపెట్టుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని అభివృద్ధి పనులు చూసి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఈడి, సిబిఐ అధికారులతో తప్పుడు కేసులు పెట్టించడం కోసం వాటిని వాడుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నియోజకవర్గ ప్రజల్ని తప్పుదారి పట్టించేందుకు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ఎనిమిదేళ్ల కాలంలో ధర్మపురి నియోజకవర్గంలో వేల కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ బిజెపి నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. బిజెపి నాయకులు వివేక్ తరచుగా పార్టీలు మారుతూ టిఆర్ఎస్ పార్టీపై విమర్శలు చేస్తుంటారని తాను ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో సైతం తెలియదని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో గ్రామాల్లో, మండల స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి సంబంధించిన సమస్యలను అవసరాలను గుర్తించి తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ కోలేటి దామోదర్, ఎమ్మెల్సీ ఎల్.రమణ, డిసిఎంఎస్ ఛైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ఎంపిపి చిట్టిబాబు, జడ్పిటిసి సభ్యురాలు బత్తిని అరుణ, మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఇందారపు రామన్న, టిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ పట్టాలపై ఎమ్మెల్యే అవగాహన లేక నోరు జారారు

- అప్పటి ఎమ్మెల్యే, ప్రస్తుత మంత్రి కొప్పుల ఈశ్వర్ సమాధానం చెప్పాలి
- నోరుజారిన ఎమ్మెల్యే చందర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ డిమాండ్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** గతంలో వైఎస్ఆర్ హయాంలో అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్.రాజశేఖర్ రెడ్డి సింగరేణి కార్మికులకు పంపిణీ చేసిన వేలాది పట్టాలను చిత్తు కాగితాలుగా వర్ణించి అసభ్యంగా మాట్లాడిన రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సింగరేణి కార్మికులకు, ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వ్యాఖ్యలపై తీవ్ర ఆక్షేపణ చెప్పారు. డాక్టర్ వైఎస్.రాజశేఖర్ రెడ్డి సింగరేణి కాలరీస్ సంస్థలోని కార్మికుల సంక్షేమార్థం కార్మికులు ఆక్రమించి కట్టుకున్న ఇండ్ల స్థలాలను రెగ్యూలరైజ్ చేసి దాదాపు 17వేల మంది కార్మిక కుటుంబాలకు పట్టాలు పంపిణీ చేశారని మక్కాన్‌సింగ్ తెలిపారు. వైఎస్ హయాంలో స్వయంగా అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్ రెడ్డి గోదావరిఖని సింగరేణి స్టేడియం గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన గొప్ప బహిరంగ సభలో 17వేల మంది కార్మికులకు పట్టాలు బహిరంగంగా పంపిణీ చేశారని, ఆ సభలో అప్పటి కేంద్ర మంత్రి జి.వెంకటస్వామి, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, అప్పటి మేడారం ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్ ఎమ్మెల్యేగా ప్రత్యేక్షంగా పాల్గొన్నారని రాజ్‌ఠాకూర్ తెలిపారు. వీరందరూ పాల్గొన్న అప్పటి ఫొటోలను మక్కాన్‌సింగ్ విలేకరుల సమావేశంలో ప్రదర్శించారు. ఈ విషయంలో అప్పుడు గోదావరిఖని ప్రాంతానికి ఎమ్మెల్యేగా ఉన్న టిఆర్ఎస్ ఎమ్మెల్యే, ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర మంత్రి, సీనియర్ శాసన సభ సభ్యులు కొప్పుల ఈశ్వర్ సరైన వివరణ ఇవ్వాలని ఆయన పట్టుబడుతున్నారు. ఒక ఎమ్మెల్యే అయి ఉండి ఒక చారిత్రక సత్యాన్ని అబాసు పాలు చేస్తూ ప్రజలను, ప్రజాప్రతినిధులను ఆ గౌరవ పరిచే విధంగా నోరు జారీ మాట్లాడిన మాటలను మక్కాన్‌సింగ్ తీవ్రంగా పరిగణించారు. అప్పటి ఎమ్మెల్యే, ప్రస్తుత మంత్రి కొప్పుల ఈశ్వర్ ఈ విషయంలో ఒక క్లారిటీ ఇవ్వాలని ఆయన అన్నారు. వైఎస్ ఆర్ సింగరేణి కార్మికులకు పట్టాల పంపిణీ సందర్భంగా ఫిబ్రవరి 6వ తేదీ 2008న రాష్ట్ర ప్రభుత్వం జీవో 166 విడుదల చేసిందని, ఈ విషయాన్ని ఎమ్మెల్యే ఎలా కాదంటారని మక్కాన్‌సింగ్ కోరుకంటి చందర్‌ను నిలదీశారు. ఈ జీవో ప్రకారం గోదావరిఖని చంద్రశేఖర్ నగర్‌లో తన తండ్రి సింగరేణి సంస్థ స్థలంలో కట్టుకున్న ఇల్లు ఆయన తండ్రి పేరు మీద ఎలా పట్టా రిజిస్ట్రేషన్ అయిందని, తన పక్కన ఉన్న ఇంటి స్థలాన్ని ఎమ్మెల్యే ఎలా వారు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆయన ప్రశ్నించారు. వైఎస్ పట్టా పొందిన చందర్ సొంతం చేసుకున్నట్లు కార్మికులందరికి ఎందుకు వరి ంచవో సరైన సమాధానం చెప్పాలని మక్కాన్‌సింగ్ చందర్‌ను నిలదీస్తున్నాడు. స్వయంగా లబ్ది పొందిన ఎమ్మెల్యే చందర్ లాగా కార్మికులు పెద్ద మేడలు కట్టుకోలేకపోయిన కనీసం ఉన్న దాంట్లో అయిన కట్టుకుంటారని ఆయన అన్నారు. ఎమ్మెల్యే చందర్ చెప్పినట్లు మంత్రి కొప్పుల ఈశ్వర్ లేదా, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ద్వారా అయిన ప్రకటించాలని ఆయన కోరారు. బాధ్యతలు గలిగిన ఒక ఎమ్మెల్యే బాధ్యతారహితంగా మాట్లాడటాన్ని ఆయన ఎమ్మెల్యే అవగాహన లోపమా లేక కావాలని ఇలా మాట్లాడారా అని మక్కాన్‌సింగ్ ప్రశ్నించారు. ఈ విషయంపై అప్పటి ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్ సమాధానం ఇవ్వాలని ఆయన భావిస్తున్నట్లు మక్కాన్‌సింగ్ తెలిపారు.

**ఎమ్మెల్యే చందర్ ఫ్రస్టేషన్‌లో (నిరాశలో) ఉన్నారు...** రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తీవ్రమైన నిరాశ, నిస్పృహలో, ఫ్రస్టేషన్‌లో ఉన్నారని మక్కాన్‌సింగ్ వ్యాఖ్యానించారు. ఆయన గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలో ప్రజలకు ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించలేదని, అందుకే ఆయన ఎన్నికలు అంటే భయపడుతున్నారని ఆరోపించారు. సంవత్సరం పొడవునా మాలలు వేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని, ఎన్నికలు అంటే భయపడి ఏమి మాట్లాడుతున్నాడో అర్థం కాకుండా ఉండి పెద్ద పెద్ద నాయకులను అవమాన పరుస్తున్నారని అన్నారు. పెద్దలు వెంకటస్వామి, వైఎస్.రాజశేకర్ రెడ్డి, శ్రీధర్‌బాబు, బడికెల రాజలింగం లాంటి వారిని అవమాన పరుస్తున్నారని ఎమ్మెల్యేను తీవ్రంగా వ్యతిరేకించారు. ఇంకా ఈ విలేకరుల సమావేశంలో కార్పొరేటర్లు ముస్తాఫా, టి.యుగేందర్, బొమ్మక రాజేష్, తిప్పారపు శ్రీనివాస్, చింతల రాజిరెడ్డి తదితరులున్నారు.

# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. ఆదివారం సెలవుదినం కావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. భక్తులతో ఆలయ ప్రాంగణాలన్నీ కిటకిటలాడాయి. ధర్మగుండంలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి మొక్కులు చెల్లించుకుని క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానికి మూడు గంటల సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# రాష్ట్రస్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా పర్లపల్లి

- సర్పంచ్ మాదాడి భారతి - నర్సింహా రెడ్డిని అభినందించిన బోయినపల్లి వినోద్ కుమార్



**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సశక్త్ వికాస్ పురస్కారాలలో భాగంగా పచ్చదనం - పరిశుభ్రత విభాగంలో రాష్ట్రస్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం " పర్లపల్లి " గ్రామం ఎంపికైంది. ఈ సందర్భంగా పర్లపల్లి సర్పంచ్ మాదాడి భారతి - నర్సింహ రెడ్డిని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ అభినందనలు తెలిపారు. రాష్ట్ర సిఎం కేసీఆర్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లె ప్రగతి, తెలంగాణ కు హరితహారం కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి పర్లపల్లి గ్రామంలో హరిత విప్లవం తీసుకుని వచ్చిన సర్పంచ్ మాదాడి భారతి - నర్సింహ రెడ్డి రాష్ట్రంలోని ఇతర గ్రామ పంచాయతీలకు ఆదర్శంగా నిలిచారని వినోద్ కుమార్ అన్నారు. భవిష్యత్తులో పర్లపల్లి సర్పంచ్ మాదాడి భారతి - నర్సింహ రెడ్డి మరిన్ని అవార్డులు, రివార్డులు సాధించాలని కోరుకుంటున్నట్లు వినోద్ కుమార్ తెలిపారు. పర్లపల్లి గ్రామాన్ని రానున్న రోజుల్లో మరింత గ్రీనరీగా తీర్చిదిద్దాలని వినోద్ కుమార్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాదాడి భారతి - నర్సింహ రెడ్డి తో పాటు బిఆర్ఎస్ లెజిస్లేచర్ పార్టీ కార్యదర్శి మాదాడి రమేష్ రెడ్డి లు ఉన్నారు.

# తెలంగాణ వీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న

- జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** తెలంగాణ వీరత్వానికి పరాక్రమానికి ప్రతీక సర్వాయి పాపన్న అని వారి ఆశయ సాధనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ అన్నారు.జిల్లా సమీకృత కార్యాలయంలో వెనుకబడిన తరగుతుల అభివృద్ధి శాఖ అధ్వర్యంలో సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి,వర్ధంతి అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు.బహుజన రాజ్యం కోరకు గోల్కొండ కోటను అధిరోహించి గోల్కొండ సంహాసనాన్ని వశపరుచుకున్న బడుగు బలహీన వర్గాల నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న అని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు సర్దార్ సర్వాయి పాపన్న ఆదర్శంగా తీసుకొని వారి ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చిదుర గోవర్ధన్ గౌడ్, కన్వీనర్ అమరేందర్, డిపిఆర్వో మామిండ్ల దశరథం, నాయకులు రమేష్, దత్తాత్రి మల్లేశం, లక్ష్మణ్, లక్ష్మిపతి, భాస్కర్, బాలరాజు, నర్సయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు దగ్గరకు వస్తే ప్రభుత్వానికి దడ పుడుతుంది

- బిజెపి నాయకులపై కక్ష సాధింపు చర్యలు - రైతు నాయకులపై కేసులు పెట్టడం సరికాదు
- మాజీ ఎంపి కవిత ఒత్తిడితోనే పోలీసులు కేసు నమోదు - నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎన్నికలు దగ్గరకు వస్తేనే ప్రభుత్వానికి దడ పుడుతుందని బిజెపి నాయకులపై కేసులు పెట్టడం సరికాదని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ ప్రభుత్వంపై మండిపడ్డారు.జగిత్యాల మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన పన్నాల తిరుపతిరెడ్డిపై కేసు నమోదు చేసి కరీంనగర్ జైలుకు తరలించగా సోమవారం నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ తిరుపతిరెడ్డి స్వగ్రామం వెళ్లి తమ కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఎంపి అరవింద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యతో రైతులపై,నాయకులపై అన్యాయంగా బిజెపి నాయకులపై కేసులు పెట్టడం సరికాదన్నారు.తిరుపతిరెడ్డి రైతు సంక్షేమం కోసం చక్కెర ఫ్యాక్టరీ ప్రారంభించాలని అనేక మార్లు ధర్నాలు చేశారని ప్రభుత్వం రైతు సమస్యలు పరిష్కరించకపోతే గత పార్లమెంట్ ఎన్నికలలో రైతు నాయకుడిగా పార్లమెంటుకు నామినేషన్లు వేసి 90 వేల ఓట్లు సాధించారని పేర్కొన్నారు.రైతు సమస్యలు పరిష్కారం కాకపోవడంతో బిజెపి కేంద్ర మంత్రులతో మాట్లాడి మొన్న బిజెపి పార్టీలో చేరాన్నారు.అది మనసులో తిరుపతిరెడ్డిపై కేసులునమోదు చేయడం సరికాదన్నారు.జగిత్యాల ఎమ్మెల్యే,మాజీ ఎంపి కవిత పోలీసులపై ఒత్తిడి చేస్తున్నారని దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.జగిత్యాల అసెంబ్లీని బిజెపి కైవసం చేసుకోవడం ఖాయమని పేర్కొన్నారు. పరామర్శించిన వారిలో మాజీ మున్సిపల్ చైర్మన్ బిజెపి నాయకురాలు భోగ శ్రావణి, మదన్మోహన్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుల పోరాటం

- ఓ కార్పొరేటర్‌పై దాడి - ప్రతి దాడికి యత్నించిన సదరు నాయకులు
- పరస్పర దాడులకు దారి తీస్తున్న వైనం
- డబ్బులు వాపస్ అడిగితే దాడులని స్పష్టం అవుతుంది
- ఫిర్యాదు అందలేదన్న గోదావరిఖని వన్‌టౌన్ సిఐ ప్రమోద్ రావు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఆర్ఎఫ్‌సిఎల్ రామగుండం ఫర్టిలైజర్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) ఉద్యోగాల కోసం ఇచ్చిన డబ్బులు వసూలు పరస్పరం భౌతిక దాడుల స్థాయికి చేరుకుంది. ఫైవ్ స్టార్ కంపెనీ నుంచి సబ్ కాంట్రాక్టర్లుగా ఉన్న ఇద్దరిలో ఒక సబ్ కాంట్రాక్టర్‌కు మరో మధ్యవర్తిత్వం వహించిన అధికార పార్టీ కార్పొరేటర్‌కు శనివారం రాత్రి ఘర్షణ జరిగినట్లుగా పట్టణంలో ప్రచారం జరుగుతుంది. పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న ఒక ప్రముఖ రాజకీయ నాయకుని సమక్షంలో వీరిద్దరు ఒకరిపై ఒకరు దూషించుకోవడం సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి వచ్చింది. సోషల్ మీడియా ద్వారా అధికార పార్టీకి చెందిన కార్పొరేటర్ నలుగురు నిరుద్యోగుల కోసం 16లక్షల రూపాయలు ఆర్ఎఫ్‌సిఎల్‌కు చెందిన ఒక సబ్ కాంట్రాక్టర్‌కు ఇచ్చినట్లు తెలిపారు. ఇందులో ఇప్పటి వరకు 4లక్షల రూపాయలు మాత్రమే వచ్చాయని, మిగిలిన డబ్బులు ఇవ్వాలని అడిగిన ఆ సబ్ కాంట్రాక్టర్‌తో కార్పొరేటర్ మధ్య మాట మాట పెరిగిన కారణంగా ఈ ఘర్షణ దాడికి దారి తీసిందని అర్థమవుతుంది. అయితే ఈ విషయంలో ఒక ప్రముఖ నాయకుడు సమన్వయ పరిచినట్లు కనిపిస్తుంది. తనకు డబ్బులు ఇచ్చిన ఆ నలుగురు యువకులు తన వద్దకు వచ్చి ఏదైనా మందు తాగి నీటి ఇంటి వద్ద చనిపోతామని బెదిరింపులకు పాల్పడుతున్నారని, అందు కోసం సదరు కాంట్రాక్టర్‌ను డబ్బులు అడిగానని, ఈ విషయంలో తాను ఆందోళన చెందినట్లు కార్పొరేటర్ వాపోతున్నాడు. ఏది ఏమైనా ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుల సమస్య ఇలా మలుపు తిరగడం అనేక ఆలోచనలు ఉత్పన్నం అవుతున్నాయి. ఈ విషయంపై వన్‌టౌన్ సిఐ ప్రమోద్ రావును సంప్రదించగా, గొడవ జరిగిన విషయం తెలిసిందేనని, అయితే ఎవరూ కూడా ఇప్పటి వరకు తమకు ఎలాంటి ఫిర్యాదు చేయలేదని తెలిపారు.



# మున్నూరు కాపులు అన్ని రంగాల్లో ముందుండాలి

**- రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్.రాజన్న, జిల్లా అధ్యక్షులు ఎం.రామస్వామి**



**కమాన్‌పూర్, ప్రభాతవార్త.**

మున్నూరు కాపులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో ముందుండాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్.రాజన్న, జిల్లా అధ్యక్షులు మల్క రామస్వామి అన్నారు. ఆదివారం రామగిరి మండలంలోని పన్నూరు పంచాయతీ పరిధిలో గల సాయిరాం గార్డెన్‌లో మున్నూరు కాపు మండల స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మున్నూరు కాపు రామగిరి మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కుడిది చలం, ప్రధాన కార్యదర్శిగా లింగం రమేష్, ఉపాధ్యక్షులుగా కుడిది వేణు, దుద్దిళ్ల రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా చిందం రమేష్, జాయింట్ సెక్రటరీగా తోట కుమార్, లక్కాకుల సంజీవ్, కోశాధికారిగా కుల్లా రాజేందర్, గౌరవ అధ్యక్షులుగా తోట చంద్రయ్య, కొమ్ము నాగన్న, మండల యువజన కమిటీ అధ్యక్షులుగా కొప్పుల సునీల్, ప్రధాన కార్యదర్శిగా కాసెట్టి మనోజ్, ఉపాధ్యక్షులుగా బండి మహేందర్, బర్ల నరేందర్, జాయింట్ సెక్రటరీగా కామ సంతోష్, కడారి సురేందర్, రైతు విభాగ కమిటీ మండల అధ్యక్షులుగా రేండ్ల కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శిగా రౌతు సత్తన్న, ఉపాధ్యక్షులుగా ఇమ్మిడిశెట్టి రాయమల్లు, సెక్రటరీగా అయిందాల రమేష్, మండల వాణిజ్య కమిటీ అధ్యక్షులుగా ఆకుల నారాయణ, కార్యదర్శిగా పుప్పాల గట్టయ్యను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు అమిరిశెట్టి రామస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి తూండ్ల శ్రీనివాస్, నియోజక వర్గ ఇన్‌ఛార్జి ఆకుల కిరణ్, శంకేసీ రవీందర్, అయిలి శ్రీనివాస్, పుల్లల కిరణ్, గాజుల ప్రసాద్, మైదం జయన్న, కామ శ్రీనివాస్, ఐలి మధు, ఏలువాక ఓదెలు, కొండ శ్రీనివాస్, బాకం రాజేశం, చిందం సమ్మయ్య, చిట్యాల యాకుబ్, చిందం రామయ్య, తోట శంకర్, కొట్టె సందీప్, రౌత శివ, అనిల్, క్రిష్ణమూర్తి, సురేష్, వెంకటేష్, రేండ్ల శ్రీనివాస్, వెంకటస్వామి తదితరులున్నారు.

# స్వచ్ఛందంగా బంద్‌కు సహకరించిన పట్టణ ప్రజలు



**ముస్తాబాద్, ప్రభాతవార్త :**

ముస్తాబాద్ మండల బీజేపీ నాయకులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపడంతో ముస్తాబాద్ పట్టణ బంద్‌కు బిజెపి నాయకులు పిలుపునిచ్చారు. దాంతో మండల కేంద్రంలో పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయగా పెద్ద ఎత్తున బిజెపి శ్రేణులు బంద్‌ను పర్యవేక్షించారు. ఆదివారం వారసంత ఉండడంతో మధ్యాహ్నం వరకు వ్యాపార వాణిజ్య వర్గాల వారు స్వచ్ఛంద బంద్‌కు సహకరించారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షుడు మెంగని మహేందర్ మాట్లాడుతూ బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కస్తూరి కార్తీక్‌రెడ్డి, బిజెవైయం ప్రధాన కార్యదర్శి పెంజర్ల కల్యాణ్ యాదవ్ అరెస్ట్‌కు నిరసనగా పట్టణ బంద్ ప్రజల మద్దతుతో ప్రశాంతంగా ముగిసిందని అన్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శి కోల కృష్ణ మాట్లాడుతూ ప్రజల కోసం రాజకీయ నాయకులు చేసుకునే విమర్శలు ప్రజాస్వామ్య విలువలకు అనుగుణంగా ఉండాలని ఎదుటి వారిని కించపరిచే విధంగా చర్యలు చేస్తే అందుకు అనుగుణంగా ప్రతి చర్యలు ఉంటాయని గమనించి మెదలుకోవాలని హెచ్చరించారు. బంద్‌కు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు, బిజెవైయం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డును తొలగించాలి

**గంభీరావుపేట, ప్రభాతవార్త :**



గంభీరావుపేట మండల కేంద్రంలోని వాగు సరిహద్దులోని వైకుంఠదామం వద్ద గల డంపింగ్ యార్డును వేరే చోటికి మార్చాలని గ్రామ సేవా సమితి ఆదివారం డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డు మూలంగా వైకుంఠదామం వద్ద చాలా దుర్గందం వాసన వస్తుందన్నారు. ఎవరైనా మరణించి తీసుకెళ్లాలన్నా చాలా ఇబ ్బందులు తలెత్తుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కర్మ అనంతరం మూడవ రోజు కార్యక్రమం చేయాలన్నా అక్కడ ఉండలేని పరిస్థితి నెలకొందని వాపోయారు. స్నానాలు చేయాలన్నా కూడా డంపింగ్ యార్డు దుర్గందంలో ఇబ్బంది ఏర్పడుతుందని తెలిపారు. డంపింగ్ యార్డు వేరే చోటికి మార్చాలని అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సేవా సమితి అధ్యక్షుడు మేకార్తి శ్రీనివాస్, మోచే నారాయణ, వంగపల్లి శంకర్, జెల్ల బూదయ్య, సిరిపురం రవి, డిటి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అసెంబ్లీ కన్వీనర్‌గా పిడుగు క్రిష్ణ ముదిరాజ్

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

బిజెపి రామగుండం అసెంబ్లీ కన్వీనర్‌గా పిడుగు క్రిష్ణ ముదిరాజ్ నియమితులయ్యారు. ఈ మేరకు గోదావరిఖని గౌతమీనగర్‌లో ఆయనకు మాజీ ఎమ్మెల్యే, మాజీ ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు సోమారపు అరుణ్ కుమార్ శాలువా కప్పి, స్వీట్ తినిపించి సన్మానించి అభినందించారు. అదేవిధంగా నియమితులైన పిడుగు క్రిష్ణకు నాయకులు కర్రావుల డేవిడ్ రాజ్, మామిడి వీరేశం, బుంగ మహేష్ అభినందనలు తెలిపారు.

## పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**- నేడే 10వ తరగతి పరీక్షలు**



**గంభీరావుపేట, ప్రభాతవార్త :**

గంభీరావుపేట మండలంలో సోమవారం జరిగే పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మండలంలోని మూడు పరీక్ష కేంద్రాలకు గాను మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర బాలికల పాఠశాలతో పాటు లింగన్నపేట గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు బాలుర పరీక్షా కేంద్రం సూపరిండెంట్ చంటి గంగారాం తెలిపారు. బాలికల మరియు లింగన్నపేట పరీక్ష కేంద్రాల సూపరిండెంట్లుగా బాల ఎల్లయ్య, లింగారెడ్డిలు వ్యవహరించనున్నారు. మండల కేంద్రంలో రెండు పరీక్షా కేంద్రాలలో 400 మంది విద్యార్థులు లింగన్నపేట పరీక్షా కేంద్రంలో 145 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అందుబాటులో విద్యార్థులకు మంచినీటి మరియు విద్యుత్ సౌకర్యం కల్పించారు. విద్యార్థులకు పరీక్ష పత్రాలు ఇచ్చే సమయం మరియు పరీక్ష పూర్తయిన అనంతరం పరీక్ష పత్రాలు ప్యాక్ చేసే సమయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లుగా పరీక్షా కేంద్రం సూపరిండెంట్ గంగారాం ఈ సందర్భంగా తెలిపారు.

## రాజ్యాధికారం ఎవరి అబ్బ సొత్తు కాదు

**రాయికల్, ప్రభాతవార్త :**

రాజ్యాధికారం ఎవరి అబ్బ సొత్తు కాదని నిరూపించిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని గౌడ సంఘం నాయకులు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని వీరాపూర్ గ్రామంలో సర్దార్ పాపన్నగౌడ్ 313వ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సర్దార్ పాపన్నగౌడ్ తెలంగాణ వీరత్వానికి, పరాక్రమానికి ప్రతీక అని అన్నారు. ఆనాటి రాచరికపు వ్యవస్థ నీడలో జమీందార్లు, జాగిర్దాల అరాచకాలను సహించలేక కడుపు మండి కత్తి పట్టిన వీరుడని, దళిత బహుజనులు ఏకమై పోరాడితేనే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడని అన్నారు. వరంగల్ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్‌ను కేంద్రంగా చేసుకొని మొఘలుల ఆధిపత్యాన్ని ఎదిరించి గోల్కొండ కోటపై జెండా ఎగురవేసి, ఏడున్నర తెలుగు నెలల పాటు పరిపాలించిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతియేటా ఆగస్టు 18 జయంతిని, ఏప్రిల్ 2 వర్ధంతిని అధికారికంగా జరిపించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీలి మల్లయ్య, మాజీ సర్పంచు బొలిశెట్టి గంగారాం, గౌడ సంఘం నాయకులు దిండిగాల రామస్వామిగౌడ్, సుందరగిరి మురళీగౌడ్, దిండిగాల జగన్‌గౌడ్, దిండిగాల రాజుగౌడ్, నాయకులు సోమ వెంకటేష్, నీలి మధు, నీలి మహేష్, సోమ శ్రీనివాస్, నీలి మహేందర్, చెదలు రమేష్, బాబు, గాజం నర్సయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ, సహాయం



**కమాన్‌పూర్, ప్రభాతవార్త.**

మండల కేంద్రంలోని రామ్‌నగర్‌కు చెందిన కల్వల రమేష్, బాపూజీనగర్‌కు చెందిన పిడుగు అర్జున్ ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబాలను మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు, సుందరం ఫౌండేషన్ పౌండర్ బోనాల వెంకటస్వామి ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఒక్కోకుటుంబానికి 25 కిలోల చొప్పున బియ్యం అందజేశారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మిమల్లు, బోనాల మల్లయ్య, వార్డ్ మెంబర్ జంగపల్లి లక్ష్మణ్, బోనాల సత్యం, వెంగలి రాజయ్య, చిప్పకుర్తి అరవింద్, చిప్పకుర్తి అరుణ , చెన్నోజు చంద్రశేఖర్, సిహెచ్.శ్రీనివాస్, కె.ప్రసాద్, కె.నర్సింగ్, సిహెచ్.చందు, రాధారపు లింగయ్య తదితరులున్నారు.

## దళితుల బతుకుల్లో వెలుగులు నింపిన స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



దళితుల బతుకుల్లో వెలుగులు నింపిన స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్ ఆమ్ ఆద్మీ పార్లమెంట్ కన్వీనర్ మాలెం మధు అన్నారు. మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో ఆమ్ ఆద్మీ పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ మాలెం మధు సహకారంతో గోదావరిఖనిలోని జ్యోతి రావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో, ద్వారకానగర్‌లోని ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలలో బాలికలకు పెన్నులు, నోట్‌బుక్కులు, స్వీట్స్‌ను ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ కన్వీనర్ మాదాసు రామ్మూర్తి, వడ్డెపల్లి శంకర్, అంబేద్కర్ సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, కమిటీ కో ఆర్డినేటర్ మైస రాజేష్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ బొంకూరి మధు, కమిటీ కోకన్వీనర్ కాంపల్లి సతీష్, అందె సదానందం, రాసపల్లి రవికుమార్‌తోపాటు తదితరులున్నారు.

# యైటింక్లయిన్‌కాలనీలో బస్తీ బాట-పల్లె బాట

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



తెలంగాణ లేబర్ పార్టీ ఆధ్వర్యంలో యైటింక్లయిన్‌కాలనీలోని 15వ డివిజన్ గోపాల్ రావు నగర్, లంబాడి తండా, రాజీవ్ నగర్, టీచర్స్ కాలనీ, తారక రామానగర్, భాస్కర్ రావు నగర్, మెయిన్ రోడ్డు, షాపింగ్ ఏరియా, 16వ డివిజన్ చిల్డ్రన్స్ పార్కు, ఎస్‌సిసిఎల్ వర్క్‌షాప్, షిర్కే క్వార్టర్స్, బృందావన్ చిల్డ్రన్స్ పార్కు, 17వ డివిజన్ కమరి ్యల్ షాపింగ్, ఎండి.క్వార్టర్స్, పోతనకాలనీ, సంతోష్ నగర్, అల్లూరు రోడ్డు, 18వ డివిజన్ శ్రీపాద కాలనీ, ఇందిరానగర్, హనుమాన్ నగర్, అల్లూరు గ్రామంలో బస్తీ బాట-పల్లె బాట కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, రామగుండం అభ్యర్థి గొర్రె రమేష్ ముందుగా కాలనీలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి పాదయాత్ర ప్రారంభించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తామని, పరిష్కారం కాకపోతే ఆందోళనలు చేపడుతామని అన్నారు. రామగుండం అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ లేబర్ పార్టీ ముందుంటుందని, రానున్న రోజుల్లో రామగుండం ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని ఈ సందర్భంగా గొర్రె రమేష్ కోరారు. కార్యక్రమంలో కొయ్యడ శివరాం, అల్లెపు తిరుపతి, గాజుల రమేష్, జక్కం కవిత, పొన్నం రజిత, అఖిల్ వర్మ, కాదాస సాయి తేజ, గుండ్ల అనిల్, బండి లత, ఉప్పల పద్మ, కుక్కల నాగవల్లి, అనిత, ఎం.రమ, ఎ.సంధ్య, ఆడెపు రాజేశ్వరి, రాంపంకి శారద, కట్కూరి శాంతమ్మ, జె.మల్లురు, కట్కూరి వెంకట్రాజ్, మంద శాంతవ్వ తదితరులున్నారు.

# ఏకలవ్య విగ్రహావిష్కరణను విజయవంతం చేయండి

మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణశివారులోని సూరయ్యపల్లె రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన ఏకలవ్యుని విగ్రహాన్ని ఈనెల 4వ తేదీన ఆవిష్కరించనున్నట్లు ఏకలవ్యసంఘం మంథని డివిజన్ అధ్యక్షుడు కుర్ర లింగయ్య, విగ్రహకమిటీ చైర్మన్ కుర్ర రాకేశ్‌తెలిపారు. ఆదివారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మంథని పట్టణ శివారులో ఏర్పాటు చేసిన ఈ ఏకలవ్యుని విగ్రహావిష్కరణకు పెద్దపల్లి, భూపాలపల్లి జడ్పీ చైర్మన్లు పుట్ట మధు, జక్కు శ్రీహర్షిణి, పెద్దపల్లి ఎంపి బొర్లకుంట వెంకటేశ్‌నేత, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణ హజరవుతారని వారు తెలిపారు. అదేవిధంగా ఎరుకల హక్కుల పోరాట సమితి ఆల్‌ఇండియా అధ్యక్షుడు వలిగి ప్రభాకర్ హజరైయ్యే ఈ కార్యక్రమానికి బహుజన సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు తగరం శంకర్‌లాల్ అధ్యక్షత వహిస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు ప్రజాస్వామిక వాదులు అధిక సంఖ్యలో



పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో దుగ్యాల శ్రీకాంత్, తగరం శంకర్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షల కేంద్రంలో శానిటేషన్

రామగిరి, ఏప్రిల్ 02, ప్రభాతవార్త



మండలంలోని పన్నూరు గ్రామ పరిధిలోని వాణిసెంకదరీ పాఠశాల్లో పది పరీక్షలు రాజే విద్యార్థు ఆరోగ్యాల దృష్ట్యా సర్పంచ్ అల్లం పద్మ ఆధ్వర్యంలో శానిటేషన్‌ను ఆదివారం చేయించారు. వివరాల్లోకి వెళ్ళితే సోమవారం నుంచి పదోతరగతి బోర్డు విద్యార్థులకు పరీక్షలు ఈ పాఠశాల్లో జరుగనున్నాయి. ఈక్రమంలో జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ ఆదేశాలతో పన్నూరు గ్రామం సెంటినరీకాలని వాణి సెంకదరీ పాఠశాల్లో పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల ఆరోగ్యా దృష్ట్యా శానిటేషన్, ఫాగ్గింక్ చేయించారు. ఈకార్యక్రమంలో గ్రామా కార్యదర్శి పురేళ్ల ఆకాశ్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు అల్లం తిరుపతి, గ్రామా పంచాయితీ సిబ్బంది తదితరులున్నారు.

## సర్పంచ్ ప్రతిమకు గౌడ సంఘ నాయకుల సన్మానం

రామగిరి, ఏప్రిల్ 02, ప్రభాతవార్త



మండలంలోని రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమకు ఎంపాటీసీకా గౌడ సంఘం నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. వివరాల్లోకి వెళ్ళితే గ్రామ పంచాయితీకి జిల్లా స్థాయిలో, అదే విధంగా రాష్ట్ర స్థాయిలో ఇటీవలే అవార్డులను అందుకున్నారు. ఈక్రమంలో తమ గ్రామంకు అవార్డులు రావడం సర్పంచ్‌గా పల్లె ప్రతిమ చేస్తున్న అభివృద్ధికి గుర్తింపు లని పలువురు సంఘం నాయకులు ఈసందర్భంగా పేర్కొన్నారు. అదే విధంగా మరింతా గ్రామా అభివృద్ధిని చేస్తూ మరిన్నీ అవార్డులను గ్రామ పంచాయితీకి తీసుకురావాలని ఆకాక్షించారు. ఈకార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మెర్కెర కిష్టస్వామిగౌడ్, జగేంటి కుమార్, పబ్బ రాజమొగిలిగౌడ్, సమ్మయ్య గౌడ్, దాసరి రాంచంద్రంగౌడ్, రాజయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, వెంకన్నగౌడ్, సత్తయ్య గౌడ్, లక్ష్మణ్‌గౌడ్, తదితరులున్నారు.

## పామ్ సండేను పురస్కరించుకొని క్రైస్తవుల ర్యాలీ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



పామ్ సండేను పురస్కరించుకొని యైటింక్లయిన్‌కాలనీలోని క్రైస్తవులు ర్యాలీ చేపట్టారు. యైటింక్లయిన్‌కాలనీలోని సిఎస్ఐ సెయింట్ జాన్స్ చర్చ్ సభ్యులు పూలతో అలంకరించిన కొబ్బరి మట్టలను చేతబూని కాలనీలోని పురవీధుల గుండా యేసు క్రీస్తు కీర్తనలు పాడుతూ మందిరానికి చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ ఎం.సుందర్ రావు మాట్లాడుతూ గడిచిన 2000 సంవత్సరాల క్రితం భూలోకాన్ని ప్రేమించి యేసు క్రీస్తు నారావతారిగా ఈ లోకానికి వచ్చాడని, ఆనాటి పరిస్థితులను బట్టి సమాధాన రాజుగా ఎరుషలేమునకు గాడిద వాహనంపై ప్రజల జయోత్సవంతో ఎరుషలేములో ప్రవేశించిన దినాన్ని జ్ఞాపకం చేసుకుంటూ సిఎస్ఐ సభ్యులంతా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రజలందరూ శాంతి సమాధానాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు బి.పూర్ణాకర్, జి.దేవ సహాయం, డి.అబ్రహం, సిహెచ్.దయాకర్, బి.శ్యామ్యూల్, కె.సుహాసినీ, బి.జ్యోతి, ఎం.శిల్పా, బి.సరిత, క్రైస్తవ సభ్యులున్నారు.

## గోదావరిఖనిలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి

గోదావరిఖని, ప్రభాతవార్త.

సర్దార్ సర్వాయి పాపన్న 313 వర్ధంతిని గోదావరిఖనిలో తెలంగాణ గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు సర్దార్ సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం సర్దార్ సర్వాయి పాపన్న పోరాట పటిమను వివరించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు కోట రవి గౌడ్, శ్రీధర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ వంగ శ్రీనివాస్ గౌడ్, పల్లెర్ల రమేష్ గౌడ్, కుమార్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులున్నారు.




## మంథనిలో ఘనంగా సర్వాయిపాపన్న వర్ధంతి వేడుకలు

మంథని - ప్రభాతవార్త



సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ 313వ వర్ధంతి వేడుకలను ఆదివారం మంథనిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎల్లమ్మ దేవాయలం వద్ద ఉన్న సర్వాయిపాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గౌడజనహక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి మాచిడి రవితేజగౌడ్ మాట్లాడుతూ పేద గౌడ కుటుంబంలో జన్మించిన సర్వాయిపాపన్న ఆనాటి జాగీర్దార్లు, జమీందారుల ఆరాచకాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని వారి అరాచకాలనుండి ప్రజలను విముక్తులను చేయాలని ఉద్యమం చేసి సబ్బండ వర్గాల వారిని ఏకతాటిపైకి తీసుకవచ్చి ప్రత్యేక గెరిల్లా సైనికులను తయారుచేసి ఎన్నో కోటలను జయించిన మహావ్యక్తి పాపన్నగౌడ్ అని ఆయన అన్నారు. ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని జమీందార్, పెత్తందారు వ్యవస్థను కూల్చేసి గొల్కొండ ఖిలాను ఏలిన తొలి తెలంగాణ వీరునిగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నిలిచాడన్నారు. ప్రతి ఒక్క యువకుడు సర్వాయిపాపన్న ను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది రఘోత్తంరెడ్డి, ఎంపిపి కొండ శంకర్, నాయకులు తగరం శంకర్‌లాల్, మాచిడి మోహన్‌గౌడ్, గొటికార్ కిషన్, పూదరి సమ్మయ్యగౌడ్, మాచిడి సత్యనారాయణ, చంద్రయ్యగౌడ్‌తో పాటు గౌడ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సంక్షేమ ఫలాలు

మంథని రూరల్ - ప్రభాతవార్త

బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే పేదవారికి అభివృద్ధి సంక్షేమ పథకాలు



అమలు అవుతున్నాయని వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని ఆదవిసోమన్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత అధికారంలోకి వచ్చిన కెసిఆర్ ప్రతి పేదకుటుంబానికి మేలు జరిగేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఆయన అన్నారు. 8 సంవత్సరాల కాలంలో ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందని గడపలేదన్నారు. మంథని నియోజకవర్గంలో ఒకసారి ఎమ్మెల్యేగా గెలిచిన పుట్ట మధు ఈ ప్రాంత అభివృద్ధి కోసం అనేక విధాలుగా కృషిచేశడన్నారు. ఒక పక్క ప్రభుత్వ పథకాలను అందిస్తూ తన తల్లిపేరుతో ఏర్పాటు చేసిన ట్రస్టు ద్వారా ప్రజలకు సేవాకార్యాక్రమాలు చేపట్టాడన్నారు. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గమునకు రూ.1400కోట్ల నిధులు వివిధ అభివృద్ధి పనులకు తీసుకవచ్చిన ఘనత ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో తిరిగి పుట్ట మధు గెలుపుకోసం అందరు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గట్టు సత్యనారాయణ, కొడారి సంపత్, పోచం,జగన్,శివశంకర్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు సర్వసిద్ధం

### నేటి నుండి ఎస్సెస్సీ పరీక్షలు

**కోరుట్ల, ప్రభాతవార్త**

బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షలకు సర్వసిద్ధమయ్యాయి. కోరుట్ల పట్టణంలో జడ్పీహెచ్ఎస్ బాలుర, గౌతమ్ మోడల్ స్కూల్, జడ్పీహెచ్ఎస్ బాలికల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కేరళ హైస్కూల్ 6 సెంటర్లు ఏర్పాటు చేయగా అందులో 1293 మంది విద్యార్థులు, మండలంలోని అయిలాపూర్ గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల, మాదాపూర్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2సెంటర్లు ఏర్పాటు చేయగా అందులో 158మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాన్నుట్లు ఎంఈఓ గంగుల నరేశం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలకు వచ్చే విద్యార్థులు సమయ పాలన పాటించాలని, 5నిమిషాల కంటే ఎక్కువ లేటుగా వస్తే పరీక్షలకు హాజరుకానివ్వమన్నారు. విద్యార్థులకు యాజమాన్యం ఫీజులు చెల్లించుకుంటే హాల్‌టికెట్లు ఇవ్వని పక్షంలో ఆన్‌లైన్ ద్వారా తీసుకువచ్చే హాల్ టికెట్లతో పరీక్షలు రాయవచ్చన్నారు. పట్టణంలో పాటూ మండలంలోని అన్ని సెంటర్‌లు సిసీ కెమెరాల పర్యవేక్షణలో ఉన్నాయని, మాస్ కాఫియింగ్‌కు పాల్పడితే డిబార్ చేయడం జరుగుతుందన్నారు.



## కుక్కకాటుతో బాలుడికి తీవ్రగాయాలు



**చొప్పదండి ప్రభాతవార్త:**

మండల పరిదిలోని రాగంపేట గ్రామంలో ఆదివారం ఉదయం బాలుడిని వీది కుక్క కరవడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ మేరకు మడుపు శ్రీనివాస్ కుమారుడు రవితేజ వారి ఇంటిముందు ఆడుకుంటూ ఉండగా కుక్క కరిచింది. దీనితో బాలుడు కేకలు వేయడంతోబాలుని తల్లి ఇంటి నుండి బయటకు వచ్చి కుక్కను తరిమి కొడుకును రక్షించుకుంది. వెంటనే కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకునివెళ్లి చికిత్స ను అందించారు. ఈ సందర్బంగా ఎంపిటిసిల ఫోరం అద్యక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ కుక్కల బెడద ఎక్కువ అవుతుందని అధికారులకు, ప్రజలకు ఎన్నిసార్లు విన్నవించిన జిల్లా అధికార యాంత్రంగం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న వృద్దులకు, పిల్లలకు కుక్కల బెడద ప్రమాదకరంగా ఉందని అన్నారు. తక్షణమే కుక్కల బెడదను నివారించకుంటే అందోళన చెస్తామని హెచ్చరించారు.

## భవన నిర్మాణ కార్మికున్ని పరామార్శించిన ప్రజాసంఘాల నాయకులు

**మంథని రూరల్ - ప్రభాతవార్త**

మండలంలోని గద్దలపల్లి గ్రామానికి చెందిన తన్నీరు రమేశ్ భవననిర్మాణ కార్మికునిగా పనిచేస్తున్న ప్రదేశంలో ప్రమాదవశాత్తు గాయపడటంతో ఆదివారం ప్రజాసంఘాల నాయకులు అతన్ని పరామార్శించారు. ఈ సందర్భంగా కార్మికుని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పనిచేస్తున్న స్థలంలో ప్రమాదం జరిగి కాలు విరగటంతో లేబర్ అధికారులు స్పందించి ప్రమాద భీమా ఇన్సు రెన్సు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అదేవిదంగా ఇంటినిర్మాణం కోసం పనిచేయించుకుంటున్న ఇంటి యజమాని స్పందించి మానవతా ధృక్పంథంలో నష్టపరిహారం చెలి ్లంచాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ల సందీప్, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదరి ్శ గొర్రెంకల సురేశ్, నాయకులు ఏల్పుల సురేశ్, అడ్డూరి సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## డైరెక్టర్ ఎన్‌వికెకు శుభాకాంక్షలు

**రామగిరి, ఏప్రిల్ 02, ప్రభాతవార్త**

సింగరేణి సంస్థ డైరెక్టర్ ఆఫరేషన్స్‌కి ఆర్జీ3 ఏరియా ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య ఆధ్వర్యంలో శుభాక్షాంలు తెలిపారు. వివరాల్లోకి వేళ్ళితే శనివారం ఏఎల్‌నిలో పర్యటించిన డైరెక్టర్‌ను కలిసిన నాయకులు ఆయనకు పుష్పా గుచ్ఛమిచ్చి శుభాక్షాంలు తెలిపారు. ఈక్యాక్రమంలో ఏఎల్‌పి ఫిట్ సెక్రటరీ దాసరి మల్లేష్, జీయం కమీటి సభ్యులు దేవ శ్రీనివాస్, తదితరులున్నారు.

## మున్నూరు కాపు మండల కమీటి

**రామగిరి, ఏప్రిల్ 02, ప్రభాతవార్త**

మండలంలోని మున్నూరు కాపు సంఘం నాయకులు ఆదివారం పన్నూరు గ్రామ పరిధిలోని సాయిరాం గార్డెన్‌లో సమావేశమ్యారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గోన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజన్న మాట్లాడుతూ మున్నూరు కాపులు ఆర్థికంగా ఎదుగుతు రాజకీయంగా ముందుడాలని ఆకాంక్షించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మల్కా రామస్వామి ఆధ్వర్యంలో మండల మన్నూరు కాపు సంఘం నూతన కమీటి ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో మున్నూరు సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణి



**చొప్పదండి ప్రభాతవార్త:**

మండల పరిధిలోని పలువురు లబ్దిదారులకు ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణి చేశారు. గంగాధర మండల పరిధిలోని బూర్గుపల్లిలో గల ఎమ్మెల్యే నివాసంలో 15 మంది లబ్దిదారులకు నాలుగు లక్షల నాలుగు వేల ఐదువందల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.సి. సెల్ బిఆర్ఎస్ మండలశాఖ అద్యక్షులు ముద్దం కుమార్, నాయకులు రాపెల్లి ఐలయ్య తదితరులు పాల్గోన్నారు.

## అంబేద్కర్ సంఘం అద్యక్షునిగా బడుగు నరేష్

**చొప్పదండి ప్రబాతవార్త:**

తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం చొప్పదండి మండలశాఖ అద్యక్షునిగా బడుగు నరేష్ నియామకం అయ్యారు. ఈ మేరకు తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నియజక వర్గ ఇంచార్జీ కల్లెపల్లి లక్ష్మణ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా నూతనంగా నియామకం అయిననరేష్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## షిర్డీ శ్రీసాయిబాబా భక్త సమాజ సమావేశం



**కోరుట్ల, ప్రభాతవార్త**

పట్టణంలోని శ్రీషిర్డీ సాయిబాబా భక్త సమాజ సర్వసభ్య సమావేశం స్థానిక ఆలయంలోని దేవాలయ సత్యనారాయణ స్వామి హాల్‌లో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఎమె ్మల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ దేవాదాయ శాఖ నుండి ఆలయాన్ని భక్త సమాజానికి అప్పగిస్తున్నామని, అట్టి జీఓను ఆలయ అధ్యక్షుడు చిదురాల భూమయ్యకు అందజేస్తున్నామన్నారు. దేవాలయాన్ని భక్తసమాజానికి అప్పగించినందుకు గానూ ఎమె ్మల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పురప్రముఖులు డాక్టర్ అనూప్‌రావు, బీఆర్ఎస్ పార్టీ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, ఆలయ ఉపాధ్యక్షుడు చిలువేరి విద్యాసాగర్‌రావు, ప్రధాన కార్యదర్శి వొద్దినేని పురుషోత్తమరావు, సహాయ కార్యదర్శులు పోతని ప్రవీణ్, కోటగిరి నాగభూషణం, కోశాధికారి గజ్జెల్లి లక్ష్మయ్య, సహాలదారు బండారి రాజేశ్వర్, కార్యవర్గ సభ్యులు కాశీనాథం, రాంనారాయణ, ఇంద్రాబాయి, లింగయ్య, అశోక్, ఆనంద్, మోహన్, హన ్మయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ నూతన కమిటీ నియామకం



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ కోరుట్ల నియోజకవర్గ ఎన్నికలు రాష్ట్ర అధ్యక్షుడు కట్కూరి మల్లేష్, జిల్లా అధ్యక్షుడు దాసం కిషన్, కార్యదర్శి మల్యాల సతీష్‌కుమార్, గౌరవాధ్యక్షుడు బూరం సంజీవ్ ఆధ్వర్యంలో ఆదివారం ఏకగ్రీవంగా జరిగాయి. అధ్యక్షునిగా బలిజ సంతోష్, కార్యదర్శిగా శివకుమార్, ఉపాధ్యక్షులుగా రాజు, రాజశేఖర్, సహాయ కార ్యదర్శులుగా గంగాధర్, రాజేష్, కోశాధికారిగా హరీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రాజశేఖర్, గౌరవాధ్యక్షునిగా నారాయణ, సలహాదారునిగా మల్లేష్, కార్యవర్గ సభ్యులుగా దుర్గాప్రసాద , శ్రీధర్, శ్రీనివాస్, గంగాధర్, నరేష్, మల్లేష , లక్ష్మణ్, రజినికాంత్‌లు ఏకగ్రీంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు ఎస్సీ, ఎస్టీ వరి ్కంగ్ జర్నలిస్టల యూనియన్ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

## సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా కొవ్వొత్తులతో నివాళి

**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండలంలోని కొలనూర్ రైల్వే గేట్ దగ్గర సర్దార్ సర్వాయి పాపన్న 313 వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ వీరత్వానికి, పరాక్రమానికి ప్రతీక అని, అన్ని వర్గాలను కలుపుకుని అప్పటి నియంతృత్వ, నిరంకుశ శక్తులకు వ్యతిరేకంగా పాపన్న పోరాడారని అన్నారు. పాపన్న జీవితం స్పూర్తిదాయకమని, ఆత్మగౌరవం కోసం వివక్ష, దురాభిమానాలకు వ్యతిరేకంగా సమాజంలోని బహుజన సముహాలను ఏకం చేసి పాపన్న పోరాడారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సామ రాజేందర్, పల్లపు కొమురయ్య, కర్క మోహన్ రెడ్డి, జిగురు రాజేందర్, బండారి చంద్రయ్య, బోయపు కొమురయ్య, యంసాని రమేష్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# యాదవులు రాజకీయంగా ఎదగాలి

**- యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు మిరాల భాస్కర్**



గంభీరావుపేట, ప్రభాతవార్త :
యాదవులు రాజకీయంగా ఎదిగి ముందుకు సాగాలని జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు మిరాల భాస్కర్ యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో మండల స్థాయి యాదవ సంఘం నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యాదవుల హక్కులు ప్రభుత్వ పథకాలు ఏవిధంగా వినియోగించుకోవాలో గొర్ల కాపరుల ఇన్సూరెన్స్‌లపై క్లుప్తంగా వివరించారు. యాదవ కులానికి చెందిన ప్రతిఒక్కరూ విద్యారంగంలో రాణించాలని అప్పుడే సమాజంలో యాదవులకు మంచి గుర్తింపు లభిస్తుందని సూచించారు. జిల్లా స్థాయిలో యాదవ సంఘం భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు రాజయ్య యాదవ్, నర్సయ్య యాదవ్, వీరవేణి మల్లేష్ యాదవ్, అంబటి సంతోష్ యాదవ్, గోదా యాదగిరి యాదవ్, మల్లేశం యాదవ్, శ్రీనివాస్ యాదవ్, అంజయ్య యాదవ్, ఎల్లయ్య యాదవ్, ఎలుకల మల్లేశం, గొడుగు దేవయ్యస్వామి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పోరాట యోధులను గుర్తించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుంది

- ఫ్యాక్స్ ఛైర్మన్ కోడూరు భాస్కర్



తంగళపల్లి, ప్రభాతవార్త :
తంగళపలిల మండలంలోని జిల్లెళ్ల గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని పురస్కరించుకొని ఫ్యాక్స్ ఛైర్మన్ కోడూరు భాస్కర్ గౌడ్ పాపన్నగౌడ్ విగ్రహం వద్ద ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోరాట యోధులను గుర్తించి అధికారికంగా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రాష్ట్ర గౌడ సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్ల మధు, ఉపసర్పంచ్ సతీష్‌రెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్ రాజిరెడ్డి, అనిల్‌రెడ్డి, కందుకూరు గణేష్‌గౌడ్, గౌడ సంఘం సభ్యులు రామగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, నర్సాగౌడ్, సత్యనారాయణగౌడ్, పర్ష గౌడ్, యెల్ల గౌడ్, రాజు, రమేష్, భానుచందర్, వినోద్, అజయ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు మనోహర్‌రెడ్డి పరామర్శ



చందుర్తి, ప్రభాతవార్త :
చందుర్తి మండలం ఎన్గల్ గ్రామానికి చెందిన పసుల రవి(27) అనే యువకుడు ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతిచెందగా రవి కుటుంబ సభ్యులను అనారోగ్యంతో మృతిచెందిన బూరుగుల రామవ్వ కుటుంబ సభ్యులను రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ముద్రకోల వెంకటేశం కుటుంబాలను బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ ఏనుగు మనోహర్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. మనోహర్‌రెడ్డి వెంట స్థానిక సర్పంచ్ లింగంపల్లి సత్తయ్య, నాయకులు ప్రసాద్, మనోహర్, జనార్దన్, సత్తయ్య, గసికంటి ప్రవీణ్, తిరుపతి, మాదాసు స్వామి, క్రాంతి, శంకర్, గసికంటి స్వామి, పసుల రవి, దావీదు, లచ్చయ్య, స్వామి, ప్రణయ్, పర్శరాం, నారాయణ, శ్రీకాంత్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## గొర్ల మందపై కుక్కల స్వైర విహారం..గొర్లు మృత్యువాత

**- హృదయ విదారకంగా రక్తసిక్తంగా సంఘటనా స్థలం**

ముస్తాబాద్, ప్రభాతవార్త :
ముస్తాబాద్ మండలంలోని నామాపూర్ గ్రామంలో రాత్రివేళలో కుక్కలు గొర్ల మందపై దాడిచేయడంతో చిట్టబోయిన నర్సింలుకు చెందిన సుమారు ముప్పై ఐదు గొర్రెలు మృతిచెందాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. దాంతో ఆ నిరుపేద కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. లక్షల రూపాయల్లో నష్టం జరిగినట్లు స్థానికులు చెబుతుండగా సర్పంచ్ వెల్మల విజయ రాంరెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆ కుటుంబాన్ని ఆదుకునేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సంఘటన జరిగిన ప్రాంతం అంతా చెల్లాచెదురుగా పడివున్న గొర్లు రక్తసిక్తంగా హృదయ విదారకంగా ఉందని ఒకవేళ ఈ దాడి మనుషులపై జరిగితే పరిస్థితి ఏంటని మదనపడ్డారు.



## కాశి మహపాదయాత్ర భక్తులకు దైవ దర్శనం



చొప్పదండి ప్రభాతవార్త:
సమస్త మానవాళి ధర్మ పరీరక్షణకు శాంతి శ్రేయస్సుకు భక్తులు కాశీ మహా పాదయాత్రను చెపట్టారు. ఈ మేరకు చొప్పదండి పట్టణానికి చెందిన దండె రవీందర్‌గురుస్వామి, తొడుపునూరి రామన్న, గోపాల్‌రావుపేటకు చెందిన నాగమల్ల లచ్చయ్య, కటికెనపల్లికి చెందిన అశనవేన బాలరాజులు చొప్పదండి లోని అన్నిదేవాలయాలలో దైవ దర్శనం చేసుకుని ఫిబ్రవరి 22న కాశీకి కాలినడకన మహా పాదయాత్రను ప్రారంభించారు. ఈ భక్తులు రోజు అంకుటిత దీక్షతో కట్టుదిట్టమైన నియమ నిబంధనలను అచరిస్తూ ధర్మపరిరక్షణ కోసం పాదయాత్రను చేశారు. నిత్యం 20 నుండి 30 కిలోమీటర్ల వరకు పాదయాత్రను చెపట్టి ఏప్రిల్ 1న కాశికి చెరుకున్నారు. నిత్యం శివనామస్మరణ చేసుకుంటూ భక్తులు గమ్యాన్ని చేరుకున్నారు. నిశ్చలమైన భక్తితో స్థిరమైన భక్తి చింతనతో పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర, మణికంఠ ఆలయం నుండి ప్రారంభమైన ఆద్యాత్మిక ప్రయాణం వారణాసికి చేరుకుని గమ్యాన్ని పూర్తి చేసుకున్నారు. కాశీ పాదయాత్ర ఎంతోపవిత్రంగా బావించి ఈ భక్తులు మరికొందరు భక్తులకు స్ఫూర్తిగా నిలిచారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ పాదయాత్రగా కాశీకి చేరుకోవడంతో తమ జన్మ ధన్యమైందని అన్నారు. దేవుని దైవకృప వల్ల మేము అందరమూ ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కాశీనాథుని దర్శనాన్ని చేసుకున్నామని అన్నారు. వీరికి దేవుని కరుణ కాటక్షాలు వారికి కుటుంబ సభ్యులకు ఉండాలని పట్టణానికి చెందిన పలువురు అర్చకులు, భక్తులు కోరారు.

## సర్వాయి పాపన్నకుఘన నివాళులు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండిపట్టణ గౌడ యువజన సంఘం అద్యక్షులు పుదరి మధు గౌడ్ ఆద్వర్యంలో గౌడ సంఘంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 324వ వర్ధంతి సందర్బంగా ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి గౌడ సంఘం అద్యక్షులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ తొలి రాజు అని బహుజన రాజ్యాధికార పోరాటయోదుడని మొగలాయి దౌర్జాన్యాల ఎదురించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడని అన్నారు. బడుగు బలహీన వర్గాలను ఏకం చేసి గోల్కోండ కోటను జయించి బలహీన వర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బత్తిని ప్రశాంత్, మేడి రాకేష్, బొడిగె గంగరాజు, గుర్రం సాయి, కొటగిరి ప్రశాంత్, బత్తిని ప్రవీణ్, బుర్ర హరీష్, బొడిగే ప్రవీణ్, బొడిగేరమేష్, బొడిగె యుగెందర్, బొడిగె శ్రావణ్, శ్రీకాంత్, తదితరులు పాల్గోన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షున్ని ఘనంగా సత్కరించిన యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

తంగళపల్లి, ప్రభాతవార్త :



సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా తంగళపల్లి గ్రామానికి చెందిన కోడి లక్ష్మణ ఏకగ్రీవంగా ఎన్నికైన నేపథ్యంలో యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడైన కోడి లక్ష్మణ్కుడు పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య మాట్లాడుతూ మా గ్రామ వాస్తవ్యుడైన కోడి లక్ష్మణ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికకావడం చాలా గర్వంగా ఉందన్నారు. కోడి లక్ష్మణ్ జీవితంలో ఇంకా ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. అనంతరం కోడి లక్ష్మణ్ మాట్లాడుతూ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘం అభివృద్ధికి తనవంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పడిగెల రాజు, ఆసాని జనార్దన్‌రెడ్డి, గంగాదర్, రాంప్రసాద్, సామల గణేష్, దేవేందర్, మల్లేశం, యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు

**- ముత్తారం ఇన్‌ఛార్జి ఎంఇఓ పల్లెపాటి సంపత్ రావు**

ముత్తారం, ప్రభాతవార్త.



పదవ తరగతి పరీక్షలకు ముత్తారం మండల కేంద్రంలోని దరియాపూర్ మోడల్ స్కూల్‌లో అన్ని ఏర్పాట్లు చేసినట్లు ముత్తారం ఇన్‌ఛార్జి ఎంఇఒ పల్లెపాటి సంపత్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. నేటి నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అయ్యి ఈ నెల 12 వరకు కొనసాగుతాయని తెలిపారు. దరియాపూర్ మోడల్ స్కూల్ పరీక్ష కేంద్రంలో మొత్తం 225 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారని, 14 మంది ఉపాధ్యాయులను విధులు నిర్వహించేందుకు నియమించినట్లు తెలిపారు. ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు పరీక్షలు జరుగుతాయని, 9 నుంచి పరీక్ష కేంద్రంలోనికి అనుమతిస్తామని, 9.35 తరువాత పరీక్ష కేంద్రంలోనికి అనుమతించరని తెలిపారు. అదేవిధంగా పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

# ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయం :

## డిసిహెచ్ఎస్ డాక్టర్ చిన్నా నాయక్

రామన్నపేట, ఏప్రిల్2 (ప్రభాతవార్త

రామన్నపేట మండల కేంద్రంలోని స్థానిక టిటిడి కళ్యాణమండపంలో ప్రతిభ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని డిసిహెచ్ఎస్ డాక్టర్ చిన్నా నాయక్ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎంపిటిసి వనం హర్షిని చంద్రశేఖర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలన్నారు. రామన్నపేట ఎంపిటిసి -3 వనం హర్షిణి చంద్రశేఖర్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి అనేక మందికి ఆకస్మిక గుండెపోటు రావడం వలన చాలామంది చనిపోవడం జరిగిందని, ప్రతిమ హాస్పిటల్ యాజమాన్యం అడిగిన వెంటనే మా ప్రాంతంలో హెల్త్ క్యాంపు నిర్వహించడం అభినందనీయమని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ క్యాంపు నిర్వహించిన ప్రతిభా హాస్పిటల్ యాజమాన్యానికి, డిసిహెచ్ఎస్ డాక్టర్ చిన్నానాయక్ కు, క్యాంపుకు సహకరించిన గ్రామ ప్రజలకు, యువకులు ,వివిధ స్వచ్ఛంద ఆర్గనైజేషన్లకు ఎంపిటిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ప్రవళిక ప్రవీణ్, సిరిగిరి మల్లారెడ్డి, వెంకటేశ్వర స్వామి, పున్న రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# తపాల శాఖలో భారీగా పెరిగిన వడ్డీ రేట్లు



నాగారం 02 (ప్రభాతవార్త

భారత తపాల శాఖలో ఉన్న అన్ని పోస్టల్ పథకాలకు వడ్డీ రేట్లు భారీగా పెరిగాయని సూర్యాపేట జిల్లా సూపరింటెండెంట్ వడ్లమూడి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ భారత ప్రభుత్వం ప్రతి మూడు నెలలకొకసారి పోస్టాఫీసు వడ్డీ రేట్లు సవరిస్తూ ఉంటుందని ఇందులో భాగంగా కొత్త ఆర్థిక సంవత్సరం 2023 ఏప్రిల్ నుండి 2024 మార్చి సంవత్సరానికి గాను పోస్టాఫీసు వడ్డీ రేట్లు బాగా పెంచిందని వాటికి సంబంధించిన వివిధ స్కీంలైన సేవింగ్ అకౌంట్ 4 శాతం, రికరింగ్ డిపాజిట్ అకౌంట్ 6.2 శాతం, టైం డిపాజిట్ అకౌంట్ 6.8 శాతం, మంత్లీ ఇన్‌కమ్ స్కీంకు 7.4 శాతం నేషనల్ సేవింగ్ సర్టిఫికెట్‌కు 7.7 శాతం, కిసాన్ వికాస్ 7.5 శాతం, సీనియర్ సిటిజన్ అకౌంట్‌కు 8.2 శాతం, సుకన్య సమృద్ధి అకౌంట్‌కు 8.0 శాతం, పిపిఎఫ్ అకౌంట్‌కు 7.1 శాతం వడ్డీ లభిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# హాత్ సే హాత్ జోడోయాత్ర విజయవంతం చేయాలి

పెన్‌పహాడ్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:



మాజీ మంత్రి, పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి జాజిరెడ్డిగూడెం మండలంలో నిర్వహించనున్న హాత్ సే హాత్ జోడో యాత్రను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దరూరు యోగానంద చార్యులు, తుంగతుర్తి నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, జాజిరెడ్డిగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోరపాక సత్య కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ హాత్ సేత హాత్ జోడో యాత్రను అత్యధికంగా ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

# దావీదు కుమారునికి జయము

పెన్‌పహాడ్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:



దావీదు కుమారునికి జయము అంటూ మండలంలోని తెలుగు బాప్టిస్ట్ సంఘ సభ్యులు నినాదాలు చేస్తూ మట్టల ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని దూపహాడ్ పెన్‌పహాడ్, నాగులపాటి అన్నారం బ్రిడ్జి అనంతారం, అన్నారం, గ్రామంలో తెలుగు బాప్టిస్ట్ సంఘ పాస్టర్లు పేరాల రాజరత్నం, ఇమ్మానియేల్ పొడపంగి సునీల్ బాబు, దేవదానంతో కలిసి పూలతో అలంకరించిన ఈత మట్టలు చేత పట్టుకొని దావీదు కుమారునికి జయము అంటూ యేసు క్రీస్తును గూర్చిన నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు ఒగ్గు సామేల్ సుధా, ఇశ్రాయేల్, పొడపంగి ప్రసాద్, మాతంగి రవి, మీసాల పిచ్చయ్య, మేకల మధుసుదన్, గుగ్గిల విజయ్, సంఘ పెద్దలు మేకల సామేల్, మేకల యోహాన్,శ్వేత, మోజెస్, చిన్నారులు పాల్గొన్నారు.

# నేటి నుండి పదవ తరగతి పరీక్షలు హాజరుకానున్న 289 మంది విద్యార్థులు

పెన్‌పహాడ్, ఏప్రిల్ 2,



నేటి నుండి పదవ తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ నకిరేకంటి రవి కుమార్ తెలిపారు. ఆదివారం ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాతుతూ మండలంలో 8 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కేజీబివి, ఆదర్శ పాఠశాల, మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలల్లో విద్యానభ్యశిస్తున్న 289 మంది విద్యార్థులకు మండల కేంద్రంలోని సెంటర్ 1 జిల్లా పరిషత్ పాఠశాలలో 189 మందికి, సెంటర్ 2 ఏంపీపీఎస్ పాఠశాలలో 100 మందికి పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పరీక్షలు ఉదయం 9:30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్ష జరుగుతుందని విద్యార్థులు సకాలానికి హాజరు కావాలని కోరారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# ఈ నెల 5న ఉచిత గుండె వైద్యశిబిరం

మఠంపల్లి ఏప్రిల్ 2 ప్రభాతవార్త

ఈ నెల 5న మండలకేంద్రంలో సాగర్ సిమెంట్ పరిశ్రమ వారి సహకారంతో సర్పంచ్ మన్నం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ కరుణాకర్ రాపోలు, అపోలోహాస్పటల్, జూబ్లిహిల్స్,హైద్రా బాద్ వారి పర్యవేక్షణలో శిబిరాన్ని ఏరా ్పటు చేస్తున్నట్లు మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవ రణలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏరా ్పటు చేస్తున్నట్లు, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఇట్టి శిబిరాన్ని మండలపరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# మెగా వైద్యశిబిరం

మఠంపల్లి ఏప్రిల్ 2 ప్రభాతవార్త

మండల ంలోని చౌటపల్లి గ్రామంలో మై హోం సిమెంట్ పరిశ్రమవారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని పరిశ్రమ అధికారులు శ్రీనివాసరావు, పర్సనల్ జిఎం నాగేశ్వరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశ్రమ పరిధిలోని అన్ని గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం కృషి చేస్తున్నామని, గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేశామని, ఈ శిబిరంలో ప్రముఖ వైద్యులు,ఖమ్మం క్యూర్ హాస్పటల్ స్పెషలిస్ట్ డాక్టర్లు, జనరల్ ఎండి, ఆర్థో, చిన్న పిల్లల వైద్యనిపుణులు, గైనకాలజిస్ట్‌లు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. అనారోగ్యానికి గురైన వ్యాధిగ్రస్థులకు మెరుగైన వైద్యం కొరకు పరిశ్రమ వారి ఆధ్వర్యంలో ఉచితంగా మందులు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కా ర్య క్రమంలో సర్పంచ్ గుండెపంగు కృష్ణవేణి, ఎంపిటిసి గుండెపంగు సైదాకుమారి, ఉప సర్పంచ్ మల్లు ఆదిలక్ష్మి,నాగిరెడ్డి, కుమ్మరికుంట్ల వెంకటనారాయణ, మై హోం పరిశ్రమ అధికారులు జగన్నాధరావు, రత్నం, డాక్టర్ శ్రీహరి, హెల్త్ ఆఫీసర్ శ్రీనివాసరావు, కార్యదర్శి కవిత తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు వెలుగు సాహితి వేదిక ఉగాది మహానంది జాతీయ పురస్కారం అందుకున్న కవి, రచయిత కర్ల శ్రీనివాస్

మఠంపల్లి ఏప్రిల్ 2 ప్రభాతవార్త



తెలుగు వెలుగు సాహితి వేదిక స్వచ్ఛంద సేవాసంస్థ హైద్రాబాద్ వారిచే తెలుగు వెలుగు ఉగాది మహానంది జాతీయ పురస్కారాన్ని మఠంపల్లివాసి, కండక్టర్ కర్ల శ్రీనివాస్ హైద్రాబాద్‌లోని త్యాగరాయ గానసభలో కళా వెంకట సుబ్బారావు కళావేదికపై సాహితి వేదిక వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ పోలోజు రాజ్‌కుమార్, సరస్వతిమాత ఉపాసకులు డాక్టర్ దైవజ్ఞశర్మ, గిన్నీస్ వరల్డ్ రికార్డు గ్రహీత వంగాల శాంతికృష్ణఆచార్య చేతుల మీదుగా పురస్కారాన్ని కర్ల శ్రీనివాస్ అందుకున్నారు. పాటలు రాస్తూ పాడుతూ సమాజంలో చైతన్యం తీసుకు వచ్చేందుకు కృషి చేస్తున్నందుకు గాను ఆయనను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కర్ల శ్రీను పురస్కారం అందుకోవడం పట్ల పలువురు కళాకారులు అభినందనలు తెలిపారు.

# కరపత్రం ఆవిష్కరణ

అర్వపల్లి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:



ఈ నెల తొమ్మిదవ తేదీన సూర్యాపేటలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా 11వ మహాసభ కరపత్రాన్ని ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పుప్పాల లక్ష్మీ నర్సయ్య, ప్రధాన కార్యదర్శి పొలిశెట్టి రాజేందర్, సహాధ్యక్షులు షేక్ రహమతుల్లా, కోశాధికారి బెల్లంకొండ దానోక్, ప్రచార కార్యదర్శి జెరిపోతుల లక్ష్మణ్, కోఆర్డినేటర్ గూకంటి రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## 58,59 క్రింద భూ క్రమబద్దీకరణకు ఏప్రిల్ 30 వరకు ధరఖాస్తులకు సమర్పించాలి

**ఏప్రిల్ 30 వరకు ప్రభుత్వ ఉత్తర్వు 58,59 క్రింద**

**నూతన ధరఖాస్తులకు అవకాశం**

**2020 జూన్ 02 నాటికి కటాఫ్ తేది పొడిగింపు**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*
జీవో నెం.58,59 ద్వారా అభ్యంతరం లేని ఆక్రమిత ప్రభుత్వ స్థలాల క్రమబద్దీకరణకు ఏప్రిల్ ఒకటి నుంచి ఏప్రిల్ 30 వరకు మీ సేవా ద్వారా ధరఖాస్తులను సమర్పించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 58,59 ప్రకారం అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్దీకరణకు 2014 జూన్ 02 కటాఫ్ తేదీ ఉండగా,దానిని 2020 జూన్ 02 కు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గత నెల 17వ తారీఖున ఉత్తర్వుల సంఖ్య 29ను జారీ చేసి,నూతనంగా భూ క్రమబద్దీకరణకు ధరఖాస్తులు చేసుకునేందుకు ఏప్రిల్ 1 నుంచి ఏప్రిల్ 30 వరకు అవకాశం కల్పించిందని,మీ సేవా ద్వారా ఏప్రిల్ 30 లోపు ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.



# గౌడ కులస్థుల ఆరాధ్యదైవం సర్దార్ సర్వాయి పాపన్న

## చిగురుమామిడిలో విగ్రహం వద్ద 313వ వర్ధంతి

*చిగురుమామిడి, ప్రభాతవార్త*
చిగురుమామిడి మండల కేంద్రంలో ఇటీవల ఏర్పాటుచేసిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం వద్ద మండల గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్ళపెల్లి తిరుపతి ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న 313వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్‌లు హాజరై పాపన్న విగ్రహానికి పూలమాల వేసి, నివాళి అర్పించి అనంతరం మాట్లాడుతూ రాచరికపు వ్యవస్థ నీడలో జమీందారులు, జాగిర్దారుల అరాచకాలను సహించలేక కత్తి పట్టిన వీరుడు, పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. బహుజన వీరుడు, గౌడ కులస్థుల ఆరాధ్య దైవం సర్వాయి పాపన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, సర్పంచ్ బెజ్జంకి లక్ష్మన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్పర్సన్ రాయోజు రజిత, రైసన జిల్లా నాయకులు సాంబారి కొమురయ్య, మండల గౌడ సంఘ నాయకులు బుర్ర తిరుపతి, బొమ్మగాని పర్శరాములు, ముంజ ప్రకాష్, చెప్యాల శ్రీనివాస్,



పరకాల కొండయ్య, బందారుపల్లి రాజు, తాళ్ళపెల్లి అరవింద్, కక్కెర్ల అవినాష్, ముఖేష్, కొడముంజ శ్రీనివాస్, ఏరుకొండ రమేష్, బత్తిని సురేష్, గట్టు మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# కాలువ ఇలా...నీరు పారేదెలా...

**- ఎల్లంపల్లి గోదావరి జలాలు రాక ఎండుతున్న పంటలు**

**- ఆందోళన చెందుతున్న రైతులు**

*చందుర్తి, ప్రభాతవార్త :*
రైతులకు కష్టకాలంలో ఎల్లంపల్లి గోదావరి జలాలు అందుతాయన్న సమయంలో సమయానికి నీళ్లు రాకపోవడంతో రైతుల పంట పొలాలు ఎండే పరిస్థితి ఏర్పడింది. గత వారం రోజుల క్రితం చందుర్తి మండలానికి ఎల్లంపల్లి గోదావరి జలాలను వదలగా చందుర్తి మండలం మలానయలు వరకు చేరాయి. మల్యాల పంప్‌హౌస్ నుండి జోగాపూర్, కిష్టంపేట, బండపల్లి వెళ్లే కాలువ జోగాపూర్ మల్యాల గ్రామాల మధ్య కోతకు గురై చెడిపోయింది. దీంతో కాల్వగుండా నీళ్లు వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. అధికారులు కాలువకు మరమ్మతులు చేపట్టకపోవడంతో నీళ్ల ప్రవాహం నిలిచిపోయింది. జోగాపూర్ సర్పంచి మ్యాకల పర్శరాములు స్పందించి జెసిబిని ఏర్పాటు చేసి కాల్వకు మరమ్మతులు చేపట్టే ప్రయత్నం చేయుగా సాధ్యం కావడం లేదని సర్పంచ్ తెలిపారు. గొలుసు జేసీబీ వాహనంతోనే కాల్వ మరమ్మతు జరిగే అవకాశం ఉందని సర్పంచి పర్శరాములు తెలిపారు. రైతులు శ్రమదానంతోనైనా కాల్వకు మరమ్మతులు చేపడితే నీళ్లు వచ్చే అవకాశం ఉంది. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన కాలువలు శిథిలావస్థకు చేరి చెట్ల పొదలతో నిండి ఉన్నాయి. ఇప్పటికైనా కాల్వలకు మరమ్మతులు చేపట్టాలని మండల రైతులు కోరుతున్నారు. ఈ విషయమైనా



నీటిపారుదలశాఖ ఈఈ సంతు ప్రకాష్‌ను వివరణ కోరగా చందుర్తి మండలానికి గోదావరి జలాలు వచ్చాయని మల్యాల సమీపంలో కాల్వకు గండి పడిందని ప్రజాప్రతినిధులు, రైతులు సహకరించుకొని సమస్య పరిష్కరించుకుంటే బాగుంటుందన్నారు.

# రాహుల్‌గాంధీపై అనర్హత వేటు కుట్రపూరిత చర్య

*ప్రభాతవార్త, ఇల్లందకుంట:*
ఇల్లందకుంట మండల కేంద్రంలో టిపిసిసి, డిసిసి, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బల్మూరి వెంకట్ ఆదేశాల మేరకు జిల్లా అధికార ప్రతినిధులు ఊకంటి మధుకర్, ఎలుకపెల్లి సంపత్ కుమార్‌లు రాహుల్‌గాంధీపై అనర్హత వేటుకు నిరసనగా ఆదివారం ఇల్లందకుంట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధులు మాట్లాడుతూ రాహుల్‌గాంధీపై అనర్హత వేటు అప్రజాస్వామ్యమని, ఇది ముమ్మాటికి కుట్రపూరిత చర్యేనని అన్నారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా ప్రజల నుండి వచ్చిన ప్రజాదరణను చూసి ఓర్వలేక పార్లమెంట్ సాక్షిగా ఈ వ్యవహారాన్ని ఎండగట్టినందుకు, 2019 కర్ణాటక ఎలక్షన్ సందర్భంలో దేశ సంపదను దోచుకొని విదేశాలకు పారిపోయిన మోదీలందరూ దొంగలేనని అన్నందుకు రాహుల్‌గాంధీపై కేసు నమోదు చేసి రెండు సంవత్సరాలు జైలు శిక్ష పడేలా చేసి, వెనువెంటనే పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేసి, తన ఇల్లును కూడా వెంటనే ఖాళీ చేయాలని నోటీసులు ఇవ్వడం ప్రజాస్వామ్యాన్ని కూని చేసే ప్రయత్నమేనని అన్నారు. వీరు దేశ సంపదను ఆదాని, అంబానీలకు దోచిపెట్టడమే కాకుండా ప్రజలపైన గ్యాస్, పెట్రోల్, డీజిల్ పైన ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్న ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు వంగ రామకృష్ణ, గూడెపు ఒదెలు, కళ్ళెం తిరుపతి రెడ్డి, మహేష్ గంగారపు, మారేపల్లి వంశీ, గడ్డి శ్రీనివాస్, అరెల్లి రమేష్, మర్రి వీరారెడ్డి, మంకు ఐలయ్య, జెలందర్ రెడ్డి, సందీప్ రెడ్డి, గోపాల్ రెడ్డి, దంసాని రమేష్, సంపత్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభం

*రామడుగు ప్రభాతవార్త:*



మండల పరిధిలోని గోపాల్‌రావుపేట బస్టాండ్ చౌరస్తాలో కొత్త సతీష్ ఎడవెల్లి మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం మైత్రి గ్రూప్ చైర్మెన్ కొత్త జైపాల్‌రెడ్డి, సర్పంచ్ కర్ర సత్యప్రసన్న వెంకటరాంరెడ్డి కలిసి ప్రారంభించారు. అనంతరం అక్కడున్నవారికి మజ్జిగ ప్యాకెట్లను పంపిణి చేశారు. వేసవికాలాన్ని దృష్టిలోపెట్టుకుని ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివెంద్రం ఏర్పాటు చేయడం పట్ల కొత్త జైపాల్‌రెడ్డి చలివెంద్ర నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ఎడవెల్లి మధుసుదన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు ఎపూరి తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు

*మానకొండూర్, ప్రభాతవార్త :*
మండలంలోని మద్దికుంట గ్రామంలో గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లగొండ తిరుపతిగౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 313వ వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జి గొపగోని నవీన్‌గౌడ్, బొంగోని సంపత్‌గౌడ్, టెక్కర్ల శ్రీనివాస్‌గౌడ్, సాగర్‌గౌడ్, నల్లగొండ శ్రీకాంత్‌గౌడ్, మధుగౌడ్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన

**నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలోని వారి స్వగృహంలో నూతన వధూవరులు జగిత్యాల జిల్లా ఐటిసెల్ జాయింట్ కన్వీనర్ నతింగ్ నాగరాజు దంపతులను కలిసి శుభాకాంక్షలు తెలిపిన నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్.వివాహ సమయంలో పార్లమెంటు సమావేశాలు ఉన్న దృష్ట్యా హాజరు కాలేదు.వీరి వెంట డా.భోగ శ్రావణిప్రవీణ్,జగిత్యాల అసెంబ్లీ కన్వీనర్ మదన్‌మోహన్ ఉన్నారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎంపి అరవింద్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



అనారోగ్యంతో బాధపడుతున్న జగిత్యాల జిల్లా భారతీయ జనతా పార్టీ కోశాధికారి శ్రుంకేట దశరథ్ రెడ్డిని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ పరామర్శించారు.అలాగే జగిత్యాల పట్టణం 33వ వార్డు కౌన్సిలర్ బండారు రజిని భర్త బండారు నరేందర్ శనివారం ఆకస్మాత్తుగా గుండెపోటుతో మరణించగా ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్.వెంట డా.భోగ శ్రావణిప్రవీణ్,మాజీ జెడ్పి చైర్పర్సన్ తుల ఉమ,జగిత్యాల అసెంబ్లీ కన్వీనర్ మదన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణను కాపాడే ఏకైక పార్టీ బిఆర్ఎస్

మొదటి పేజి తురువాయి..



కరీంనగర్ రూరల్ మండలం నగునూరు గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి మంత్రి గంగుల కమలాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా బలమే కార్యకర్తలు.. ఏ ఒక్క కార్యకర్తకు బాధ కలిగినా నాకు కలిగినట్టే.. నా చివరి రక్తం బొట్టు వరకు కార్యకర్తల ముకంలో చిరునవ్వు కోసమే పని చేస్తానని పేర్కొన్నారు. మనమందరం కెసిఆర్ బలగమని, మనమంతా ఐకమత్యంగా ఉండి బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసుకుందామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాకముందు మనమందరం ఉన్నామని, ఎంతో మంది సిఎం, పిఎంలు వచ్చారు, పోయారే మన కోసం చేసిందేమీ లేదన్నారు. మన పరిస్థితులు ఎలా ఉండేవో ఆలోచించుకోవాలన్నారు. సమైఖ్య పాలనలో కరెంటు ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి, త్రాగునీటి కోసం ట్యాంకర్ల వద్ద యుద్దాలు చేసిన రోజులు ఉండేవని, కానీ తెలంగాణ వచ్చాక కరెంటు, త్రాగునీటి ఇబ్బంది లేకుండా చేశామన్నారు. సమైఖ్య పాలనలో 75 సంవత్సరాలుగా పేరుకుపోయిన దరిద్ర్యాన్ని తొలగిస్తున్నామన్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రిగా కెసిఆర్ ఉన్నారు కాబట్టే వనరులను మనం సంరక్షించుకొని వాడుకునే పరిస్థితి ఉందన్నారు. పచ్చని తెలంగాణను చూసి విపక్షాలకు కడుపు మంట, కళ్ల మంట ప్రారంభం అయ్యిందని, మన వనరులను కొల్లగొట్టాలని, రాజ్యాధికారం కావాలని మాయమాటలు చెప్పి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీల అధిష్టానం ఢిల్లీలో ఉందని, అక్కడి నుండి కంట్రోల్ చేస్తూ ఇక్కడి వనరులను దోచుకోవడానికి చూస్తున్నారన్నారు. తెలంగాణను కాపాడే ఏకైక పార్టీ బిఆర్ఎస్ అని, మన పిల్లల భవిష్యత్తు, రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించేది బిఆర్ఎస్ పార్టీ అన్నారు. రాష్ట్రంలో ఓటు అడిగే హక్కు కేవలం బిఆర్ఎస్ పార్టీకే ఉందని, చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు ఎవరిని అడిగినా ఇదే విషయం చెబుతారన్నారు. మనమంతా ఒక కుటుంబమని, కుటుంబంలో చిన్న చిన్న మనస్పర్ధలు సహజమని, వాటిని అంతర్గతంగా పరిష్కరించుకుందామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సిఎం కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలు చేపడుతున్నారని, ఆయన చేతులకు మనమంతా బలం కావాలన్నారు. కార్యకర్తలు పార్టీని కాపాడితే పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటుందన్నారు. క్రమశిక్షణ కలిగిన పార్టీ బిఆర్ఎస్ అని, అందరూ క్రమశిక్షణ దాటవద్దని సూచించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, సుడా ఛైర్మన్ జి.వి.రామకృష్ణ రావు, జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ కనుమల్ల విజయ, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ పొన్నం అనిల్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 17వ శతాబ్ధంలోనే బహుజన రాజ్యాన్ని స్థాపించిన

# పోరాటయోధుడు సర్వాయి పాపన్న

### - కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్



**కరీంనగర్, ప్రభాతవార్త:** 17వ శతాబ్ధంలోనే బహుజన రాజ్యాన్ని స్థాపించిన తొలి బహుజన పోరాటయోధుడు సర్ధార్ సర్వాయి పాపన్న అని కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్ అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్ధార్ సర్వాయి పాపన్న 313వ వర్ధంతి కార్యక్రమంలో ఆమె పాల్గొని సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన కోసం, మన అస్తిత్వం కోసం పోరాడిన మహనీయుల జీవన ప్రమాణాల గురించి భావితరాలకు ఖచ్చితంగా తెలియజేయాలన్నారు. ట్రైనీ కలెక్టర్ నవీన్ నికోలస్, బిసి సంక్షేమ అధికారి రాజమనోహర్, బిసి సర్ధార్ సర్వాయి పాపన్న సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వీరస్వామి గౌడ్, జిల్లా అధ్యక్షుడు గణపతి రాజు, బుర్ర నర్సయ్య, ఉపాధ్యక్షుడు గండి వీరస్వామి, గుర్రం భాగ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌సిసితో విద్యార్ధులకు సేవా దృక్పథం, క్రమశిక్షణ పెరుగుతుంది

### పూర్వ విద్యార్ధులు కళాశాల అభివృద్ధికి సహకరించాలి

### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఎన్‌సిసి శిక్షణతో విద్యార్ధులలో సేవా దృక్పథం క్రమశిక్షణ ఎంతగానో పెంపొందుతాయని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ ఎస్‌కెఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో క్రీడా ప్రాంగణం ప్రారంభించి,7.60 లక్షలతో యువత,ఎన్‌సిసి శిక్షణ కోర్సు గ్రౌండ్ నిర్మాణం కోసం అభివృద్ధి పనులకు ఆదివారం శంకుస్థాపన చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,ఎమ్మెల్సీ ఎల్.రమణ.ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్‌సిసి ద్వారా విద్యార్ధులకు సేవా దృక్పథం,క్రమశిక్షణ అలవడుతుంది.పూర్వ విద్యార్ధులు ముందుకు వచ్చి కళాశాల అభివృద్ధికి సహకారం అందించాలి.బాస్కెట్ బాల్ కోర్టు కోసం రూ.5 లక్షలు నిధులు మంజూరు చేస్తానని,పోలీస్ శాఖ ఉద్యోగార్ధులు కోసం,నిరుద్యోగుల కోసం 33 లక్షలతో రన్నింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.12 వేల 300 గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు,జగిత్యాల పట్టణంలో 15 క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు,ప్రతి పట్టణంలో ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు ద్వారా ప్రజలకు ఉపయోగం,ఆరోగ్య తెలంగాణ దిశగా ముఖ్యమంత్రి ఆలోచన అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,స్థానిక కౌన్సిలర్ తోట మల్లికార్జున్,కమిషనర్ డా.నరేష్,ప్రిన్సిపల్ అశోక్,డిఈ రాజేశ్వర్,కౌన్సిలర్ కూతురు రాజేష్,డిప్యూటి డిఎమ్‌హెచ్‌వో శ్రీనివాస్,వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అడ్వకేట్ నర్సయ్య,నాయకులు మొగిలి,ఒల్లెం మల్లేషం, దాయాల మల్లారెడ్డి, కూతురు శేఖర్, ఏనుగుల నరేష్, శ్రీధర్‌రావు, నుగుల రాజు, విద్యార్ధులు, నాయకులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్‌ను వెంటనే ప్రక్షాళన చేయాలి

### 11వేల ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే నోటీఫికేషన్ ఇవ్వాలి

### సీఎం కేసీఆర్‌కు లేఖ రాసిన ఓసీ జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు




**మానకొండూర్, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్‌ను వెంటనే ప్రక్షాళన చేసి పారదర్శకంగా ఎలాంటి లోపాలు లేకుండా ప్రకటించిన ఉద్యోగ నియామకాలను వెంటనే భర్తీకి చర్యలు తీసుకొని అర్హులైన లక్షలాది మంది నిరుద్యోగ యువతకు న్యాయం చేకూర్చడానికి చర్యలు తీసుకోవాలని ఓసీ సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు రైతు నాయకుడు పోలాడి రామారావు ముఖ్యమంత్రి కేసీఆర్ ను కోరారు. సీఎం కేసీఆర్‌కు రాసిన లేఖ వివరాలను ఆదివారం విలేఖరుల సమావేశంలో రామారావు వివరించారు. రాష్ట్రంలో సంక్షేమ గురుకులాల్లో పెండింగ్‌లో ఉన్న 11వేల ఉపాధ్యాయ, ఆధ్యాపక ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో రైతాంగాన్ని ఆదుకునేందుకు వీలుగా రైతులకు కల్పిస్తున్న 5లక్షల రూపాయల రైతు భీమా వయోపరిమితిని 59సంవత్సరాల నుండి 69సంవత్సరాలకు పెంచాలని, 50సంవత్సరాలు నిండిన రైతులకు నెలకు 5వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, సన్న, చిన్నకారు రైతుల వ్యవసాయాన్ని ఉపాధిహామీ పథకంలో అనుసంధానం చేయాలని, అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను క్లస్టర్ల ప్రతిపదిక కాకుండా, గ్రామాన్ని యూనిట్‌గా పరిగణించి ఆదుకోవాలని లేఖలో రామారావు పేర్కొన్నారు.

## దళితవాడలో తాగునీటికి

# తండ్లాడ

- చెడిపోయిన మూడు బోరు బావులు - మిషన్ భగీరథకు నోచుకోని కాలనీ
- నిత్యం నీటి కోసం తిప్పలు - పట్టించుకోని పాలకవర్గం, అధికారులు
- పలుమార్లు విన్నవించుకున్న పట్టించుకునేవారేరి - దళితులు కావడంతో చిన్నచూపు
- గుక్కెడు తాగేందుకు కలెక్టర్ నీళ్లు ఇవ్వాలంటున్న కాలనీవాసులు





**కోనరావుపేట,ప్రభాతవార్త:**

ప్రభుత్వాలు మారిని, పాలకులు మారిన, ఏకంగా బంగారు తెలంగాణ వచ్చినప్పటికి దళితుల బతుకులు మారడం లేదు. గుక్కెడు నీళ్ల కోసం నిత్యం తండ్లాడే పరిస్థితి నెలకొంది. తాగడానికి నీళ్లు ఇవ్వండని, పాలకులను, అధికారులను అడగుని రోజు లేదు. దళితుల కాలనీలో ఉన్న నాలుగు బోరు బావులకు మూడు బోరు బావులు చెడిపోయి యేడాది గడుస్తున్నప్పనటికి మరమ్మతులు చేసే నాథుడే కరువయ్యాడు. మిషన్ భగీరథ నీళ్లు ఎలా ఉంటాయో తెలియని దళితులకు తాగడానికి నీళ్లు లేక నిత్యం అవస్థలు పడుతున్నారు. బోరు బావులు మరమ్మతు చేయాలని పలుమార్లు గ్రామ పంచాయతీ కార్యదర్శికి కాలనీ వాసులు విన్నవించుకున్న పట్టించుకోని పరిస్థితి. పాలక వర్గం సైతం ఆటు వైపు కన్నెత్తి చూడడం లేదని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో దళిత వాడలో తాగడానికి నీళ్లు లేక కాలనీ వాసులు ఖాళీ బిందెలతో ఆదివారం ఆందోళనకు దిగారు. నిత్యం తాగడానికి నీళ్లు లేక తిప్పలు పడుతున్న పట్టించుకునే వారే కరువయ్యారని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో సుమారు వంద కుటుంబాలు ఉండగా, వారికి తాగడానికి, ఇంటి అవసరాల కోసమని గతంలో నాలుగు బోరు బావులు నిర్మించారు. కాగా అందులో మూడు బోరు బావులు చెడిపోయినాయి. ఒక్కటి మాత్రమే కాలనీకి నీటి సరఫరా చేస్తుంది. ఆ నీళ్లు సరిపోకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ నలా నీళ్లు కూడా ఐదు నిమిషాల కంటే ఎక్కువగా రావడం లేదని వాపోయారు. తమ సమస్యలను పలుమార్లు ఎంపీడీవో, పాలకవర్గానికి, పంచాయతీ కార్యదర్శికి దృష్టికి తీసుకవెళ్లిన పట్టించుకోవడం లేదన్నారు. అదేవిధంగా వేసవి కాలం సమీపంలో తాగు నీటికి ఇబ్బందులు తలెత్తుంటే, వచ్చే రోజుల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉండి, తాగడానికి నీళ్లు లేకపోతే పరిస్థితి దారుణంగా ఉంటుందనీ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంత్ తమ సమస్యను పరిష్కరించి, తాగడానికి గుక్కెడు నీళ్లు ఇవ్వాలనీ కిరణ్, ఒద్యారపు శంకర్, దొబ్బల ప్రభాకర్, ప్రశాంత్, మహేష్, శంకరవ్వ, కవిత, కొమురవ్వ, పావని, సుకునవ్వలు కోరుతున్నారు.



### దళితులనే కాలనీ పై చిన్నచూపు.. దొబ్బల నరేష్, కాలనీవాసుడు

ఎండ కాలం రాకముందే తాగడానికి నీళ్లు లేక అవస్థలు పడుతున్నాం. మూడు బోరుబావులు చెడిపోయి యేడాది అవుతున్న, వాటికి మరమ్మతులు చేయమని, ఎంపీడీవో,సర్పంచ్,పంచాయతీ కార్యదర్శికి విన్నవించుకున్న పట్టించుకుంటా లేరు. దళితుల మనే ఉద్ధేశ్యంతోనే తమ కాలనీలో నీళ్లకు తిప్పలు ఉన్న పట్టించుకుంటలేరు. తాగడానికి గుక్కెడు నీళ్లు ఇవ్వని ఈ బంగారు తెలంగాణ ఎందుకు. మరిన్ని రోజుల్లో తాగడానికి కటకట లేకుండా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి స్పందించి కాలనీకి తాగడానికి నీళ్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. మిషన్ భగీరథ నీళ్లు కూడా రావడం లేదు.